వాస్తవం
డెయిలీ.కామ్
ఉన్నది ఉన్నట్లుగా
డిజిటల్ పత్రిక
ఆదివారం 12.04.2026
ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)

జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్ట్స్ సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్ట్స్ హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110

# విషం కక్కిన వేమూరి కలం

- పతనావస్థకు రాధాకృష్ణ పాత్రికేయం
- వైసీపీ నేతల భార్యల మీద రోత వ్యాఖ్యలు
- వేమూరి రాధాకృష్ణ జర్నలిస్టేనా?
- ఛీ..ఛీ ఇదెక్కడి జర్నలిజం?
- రోత రాతలను ఖండించాల్సిన మేధావులే పత్రికా స్వేచ్ఛ అంటూ భజన చేయడమా?

ఆంధ్రజ్యోతి సంస్థల ఎండి వేమూరి రాధాకృష్ణ ఎవరు ఏమనుకున్నా తను మాత్రం ఏపీ సీఎం చంద్రబాబుని 365 రోజులు భుజానికెత్తుకుంటానని తన రాతల ద్వారా నిరూపించుకుంటూనే ఉంటారు.ప్రతీ ఆదివారం వేమూరి రాధాకృష్ణ తన పత్రిక ఆంధ్రజ్యోతిలో కొత్త పలుకు అనే శీర్షిక పేరుతో రాస్తుంటారు.ఈ కొత్త పలుకు శీర్షికలో కొత్తదనం ఏమీ ఉండదు.ప్రతీ వారం తెలుగు దేశం అధినేత చంద్రబాబు భజన చేయడం..ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ మీద ద్వేషం కక్కడం మినహా మరొకటి ఉండదు.

ఈ వారం కొత్తపలుకులో వేమూరి వారు మాజీ సీఎం వైఎస్ జగన్ ఏపీ రాజధానిగా మచిలీపట్నం..విజయవాడ..గుంటూరులను కలుపుతూ 'మావీగన్' అని చేసిన కొత్త ప్రతిపాదనపై శివాలెత్తిపోయారు.తాను జర్నలిస్టుని అని మరచిన వేమూరి ఓ రాజకీయ నేతగా విమర్శలు సంధించారు.రాజధానిగా అమరావతిగా కాకుండా ఇంకే ప్రతిపాదన వచ్చినా కనీసం దాని మంచీ చెడులను విశ్లేషించాల్సిన ఓ పాత్రికేయుడి ధర్మాన్ని మరచి వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోపాటు నేతల భార్యలను కించపరుస్తూ దారుణమైన వ్యాఖ్యలు చేశారు.వేమూరి రాధాకృష్ణ మహిళలపై ఇంత దారుణమైన వ్యాఖ్యలను సమర్ధిస్తూ అక్కడి అధికార పార్టీ నేతలు మరింత హేళనగా మాట్లాడుతూ నిరసనలు తెలిపిన వారిపై కేసులు బనాయిస్తుండటం చూస్తున్నాం.తమ పార్టీ నేతల భార్యల విషయంలో తప్పుడు వార్తలు రాశారంటూ వైసీపీ నేతలు చేస్తున్న నిరసనలపై పత్రికా స్వేచ్ఛపై దాడిగా చిత్రీకరించే పనిని కొందరు నేతలు తలకెత్తుకున్నారు.పత్రికా స్వేచ్ఛనా? లేక వేమూరి స్వేచ్ఛనా ? అనే ప్రశ్న వేయాల్సి ఉంది.పత్రికా స్వేచ్ఛ ముసుగులో ఏదైనా రాయొచ్చా? మహిళలను కించపర్చొచ్చా? అని వేమూరికి మద్దతు ఇస్తున్న ప్రముఖ రాజకీయ మేధావులు తెలపాలి.




2లో..

## బీఆర్ఎస్‌తో జీవన్ రెడ్డి చేతులు కలపడం బాధాకరం

**మహేశ్ కుమార్ గౌడ్**

**ములుగు, ఏప్రిల్ 11:** కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరి మాజీ మంత్రి జీవన్ రెడ్డి తప్పుచేశారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. ఇన్నాళ్లు తమకంటే ఎక్కువగా బీఆర్ఎస్ అవినీతిపై మాట్లాడిన ఆయన ఆ పార్టీతో చేతులు కలపడం బాధాకరమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ముక్కలైందని.. ఆస్తుల కోసం కొట్టుకుంటున్నారని విమర్శించారు. బీజేపీకి తెలంగాణలో ఆదరణ లేదని అన్నారు. శనివారం ములుగు జిల్లాలో మహేశ్ కుమార్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉన్నఫలంగా ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ 100స్థానాల్లో గెలుస్తుందని మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. దశా, దిశా లేకుండా పదేళ్లు కేసీఆర్ పరిపాలన చేశారని, రూ.8 లక్షల కోట్లు అప్పు చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తమ ప్రభుత్వం నిలబెట్టు



కుంటుందని తెలిపారు. కాంట్రాక్టర్లు ఇచ్చే డబ్బులతో జేబులు నింపుకోవడంతోనే కాళేశ్వరం కూలిపోయిందని మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు.


## 20న మోతేలో కేసీఆర్ భారీ సభ

### లక్షమంది సమీకరణకు టార్గెట్

**ఏర్పాట్లు పరిశీలించిన జీవన్ రెడ్డి, కొప్పుల ఈశ్వర్**

**వాస్తవం: జగిత్యాల:**

జగిత్యాల జిల్లా మోతెలో ఈ నెల 20వ తేదీన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భారీ బహిరంగ సభ జరగనుంది. ఈ సందర్భంగా సభాస్థలిని పార్టీ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావు, ఎమ్మెల్యే కల్వంకుట్ల సంజయ్, మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, జీవన్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, తుల ఉమ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ.. ఈ నెల 20న మోతెలో కేసీఆర్ భారీ బహిరంగ సభ ఉండబోతుందని తెలిపారు. లక్షకు పైగా జనాభాకు అనుగుణంగా సభాస్థలిని ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు.కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.. ప్రజాభీష్టం మేరకే జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో రెండున్నరేళ్లలో తెలంగాణ అస్తవ్యస్తమైందని విమర్శించారు. కేసీఆర్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు.జీవన్ రెడ్డి ఏనాడూ అధికారం కోసం పాకులాడలేదని కల్వకుంట్ల సంజయ్ అన్నారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని గుర్తించిన ఆయన బీఆర్ఎస్‌లో చేరారని తెలిపారు. స్థానిక ప్రజలు, కార్యకర్తల అభిప్రాయంతోనే బీఆర్ఎస్‌లోకి జీవన్ రెడ్డి వచ్చారని పేర్కొన్నారు. జీవన్ రెడ్డి మార్గదర్శనం, సూచనలతో ముందుకెళ్తామని స్పష్టం చేశారు.



జగిత్యాల జిల్లా మోతేలో ఈ నెల 20వ తేదీన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భారీ బహిరంగ సభ జరగనుంది. ఈ సందర్భంగా సభాస్థలిని మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, జీవన్ రెడ్డి, పరిశీలించారు.

## హైదరాబాద్‌లో జీసీసీ ఏర్పాటుపై పీకో టెక్నాలజీ ఆసక్తి

**ఐటీ,పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



పికో టెక్నాలజి సిఇఓ జారోడ్ యుస్టర్ కు జ్ఞాపిక అందజేస్తున్న మంత్రులు శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకటరెడ్డి. ఫోటోలో పికో ఇండియా సిఇఓ కోదండరామన్, డైరెక్టర్ సీతారాంలు ఉన్నారు.

**హైదరాబాద్, ఏప్రిల్ 11 (వాస్తవం):** న్యూయార్క్ కేంద్రంగా పనిచేస్తున్న పీకో టెక్నాలజీ ఇండియా హైదరాబాద్‌లో జీసీసీ ఏర్పాటు చేయడానికి ఆసక్తి చూపిస్తోందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో పీకో టెక్నాలజీ విస్తరణకు ప్రణాళికలు రచిస్తున్నామని పేర్కొన్నారు. శనివారం తెలంగాణ సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబుతో పీకో టెక్నాలజీ ప్రతినిధులు సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు.5 నుంచి 20 సంవత్సరాల అవసరాలకు సరిపడే మౌలిక సదుపాయాల కోసం ప్రణాళికలు చేస్తున్నామని అన్నారు. హైదరాబాద్ జీసీసీలల గమ్యస్థానమని పేర్కొన్నారు. గ్లోబల్ ఫైనాన్స్ కంపెనీలు హైదరాబాద్‌కు వచ్చేందుకు ఆసక్తి చూపిస్తున్నాయని తెలిపారు. బెంగళూరు, ముంబైతో పోలిస్తే తక్కువ ట్రాఫిక్, కాలుష్యం హైదరాబాద్‌కు అడ్వాంటేజ్ అని తెలిపారు. ఆఫీస్ ఆక్యుపెన్సీ హైదరాబాద్‌లో 73శాతం, ముంబైలో కేవలం 52శాతం మాత్రమేనని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల ఆరోగ్య పరిస్థితి విషమం



**హైదరాబాద్, ఏప్రిల్ 11:** మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర రావు ఆరోగ్య పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న ఆయన ప్రస్తుతం హైదరాబాద్‌లోని కాంటినెంటల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గత 10 రోజులుగా ఆసుపత్రిలోనే మాజీ సీఎం ఉన్నారు. వృద్ధాప్య సంబంధిత సమస్యలు తీవ్రమవడంతో వైద్యులు ఆయన్ను ఐసీయూలో ఉంచి పర్యవేక్షిస్తున్నారు. మల్టిపుల్ ఆర్గాన్స్ దెబ్బతినడం, డయాలసిస్ కారణంగా ఆయన ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

## అర్ధ శతకంతో అభిషేక్ విధ్వంసం

పంజాబ్ గడ్డ మీద సన్‌రైజర్స్ హైదరా బాద్ ఓపెనర్ అభిషేక్ శర్మ(74) శివాలెత్తిపోయాడు. సిక్సర్ల మోతతో పంజాబ్ కింగ్స్ బౌలర్లను బెంబేలెత్తించిన అభిషేక్ అర్ధ శతకంతో అదిరే ఆరంభమిచ్చాడు. ఓపెనర్ ట్రావిస్ హెడ్(38)సైతం మెరుపు ఇన్నింగ్స్ ఆడడంతో పవర్ ప్లేలోనే స్కోర్ 100 పరుగులు దాటింది. ఆకాశమే హద్దుగా చెలరేగుతున్న ఈ ద్వయాన్ని ఎట్టకేలకు శశాంక్ సింగ్(2-20) విడదీశాడు. ముల్లన్‌పూర్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓపెనర్లు దుమ్మురేపారు. పంజాబ్ కింగ్స్ బౌలర్ల భరతం పడుతూ అభిషేక్ శర్మ(74), ట్రావిస్ హెడ్(38)లు బౌండరీల మోత మోగించారు. వీరిద్దరి ఊచకోతతో ఆరు ఓవర్లకే స్కోర్ వంద దాటింది. ఈ జోడీని విడదీసేందుకు శశాంక్ సింగ్(2-20) చేతికి బంతి ఇచ్చిన శ్రేయాస్ అయ్యర్ ఫలితం సాధించాడు.

# విషం కక్కిన వేమూరి కలం

- పతనావస్థకు రాధాకృష్ణ పాత్రికేయం
- వైసీపీ నేతల భార్యల మీద రోత వ్యాఖ్యలు
- వేమూరి రాధాకృష్ణ జర్నలిస్టేనా?
- ఛీ..ఛీ ఇదెక్కడి జర్నలిజం?
- రోత రాతలను ఖండించాల్సిన మేధావులే పత్రికా స్వేచ్ఛ అంటూ భజన చేయడమా?

**ఆంధ్రజ్యోతి సంస్థల ఎండి వేమూరి రాధాకృష్ణ ఎవరు ఏమనుకున్నా తను మాత్రం ఏపీ సీఎం చంద్రబాబుని 365 రోజులు భుజానికెత్తుకుంటానని తన రాతల ద్వారా నిరూపించుకుంటూనే ఉంటారు.ప్రతీ ఆదివారం వేమూరి రాధాకృష్ణ తన పత్రిక ఆంధ్రజ్యోతిలో కొత్త పలుకు అనే శీర్షిక పేరుతో రాస్తుంటారు.ఈ కొత్త పలుకు శీర్షికలో కొత్తదనం ఏమీ ఉండదు.ప్రతీ వారం తెలుగు దేశం అధినేత చంద్రబాబు భజన చేయడం..ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ మీద ద్వేషం కక్కడం మినహా మరొకటి ఉండదు.**

**ఈ వారం కొత్తపలుకులో వేమూరి వారు మాజీ సీఎం వైఎస్ జగన్ ఏపీ రాజధానిగా మచిలీపట్నం..విజయవాడ..గుంటూరులను కలుపుతూ 'మావీగన్' అని చేసిన కొత్త ప్రతిపాదనపై శివాలెత్తిపోయారు.తాను జర్నలిస్టుని అని మరచిన వేమూరి ఓ రాజకీయ నేతగా విమర్శలు సంధించారు.రాజధానిగా అమరావతిగా కాకుండా ఇంకే ప్రతిపాదన వచ్చినా కనీసం దాని మంచీ చెడులను విశ్లేషించాల్సిన ఓ పాత్రికేయుడి ధర్మాన్ని మరచి వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోపాటు నేతల భార్యలను కించపరుస్తూ దారుణమైన వ్యాఖ్యలు చేశారు.వేమూరి రాధాకృష్ణ మహిళలపై ఇంత దారుణమైన వ్యాఖ్యలను సమర్థిస్తూ అక్కడి అధికార పార్టీ నేతలు మరింత హేళనగా మాట్లాడుతూ నిరసనలు తెలిపిన వారిపై కేసులు బనాయిస్తుండటం చూస్తున్నాం.తమ పార్టీ నేతల భార్యల విషయంలో తప్పుడు వార్తలు రాశారంటూ వైసీపీ నేతలు చేస్తున్న నిరసనలపై పత్రికా స్వేచ్ఛపై దాడిగా చిత్రీకరించే పనిని కొందరు నేతలు తలకెత్తుకున్నారు.పత్రికా స్వేచ్ఛనా? లేక వేమూరి స్వేచ్ఛనా ? అనే ప్రశ్న వేయాల్సి ఉంది.పత్రికా స్వేచ్ఛ ముసుగులో ఏదైనా రాయొచ్చా? మహిళలను కించపర్చొచ్చా? అని వేమూరికి మద్దతు ఇస్తున్న ప్రముఖ రాజకీయ మేధావులు తెలపాలి.**




ఆంధ్రజ్యోతి సంస్థల ఎండి వేమూరి రాధాకృష్ణ ఎవరు ఏమనుకున్నా తను మాత్రం ఏపీ సీఎం చంద్రబాబుని 365 రోజులు భుజానికెత్తుకుంటానని తన రాతల ద్వారా నిరూపించుకుంటూనే ఉంటారు.ప్రతీ ఆదివారం వేమూరి రాధాకృష్ణ తన పత్రిక ఆంధ్రజ్యోతిలో కొత్త పలుకు అనే శీర్షిక పేరుతో రాస్తుంటారు.ఈ కొత్త పలుకు శీర్షికలో కొత్తదనం ఏమీ ఉండదు.ప్రతీ వారం తెలుగు దేశం అధినేత చంద్రబాబు భజన చేయడం..ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ మీద ద్వేషం కక్కడం మినహా మరొకటి ఉండదు.వాస్తవానికి వేమూరి రాధాకృష్ణ పూర్వ ఆంధ్రజ్యోతిలో సైకిల్ మీద తిరుగుతూ వార్తలు సేకరించే స్థాయి జర్నలిస్టు అనేది జగమెరిగిన సత్యమే. జర్నలిజంలోకి రాకమునుపు సైకిల్ మీద కిరోసిన్‌ని దొంగతనంగా అమ్ముతుండేవాడినని ఆయనే స్వయంగా ఏదో సందర్భంలో బయటపెట్టారు.ఇంతటి సామాన్య జీవితం నుంచి నేడు ఒకప్పుడు తను పనిచేసిన ఆంధ్రజ్యోతి పత్రికకే అధిపతి అయ్యారంటే ఇందులో వేమూరి రాధాకృష్ణ కృషి ఉందో లేక మరేదైనా మర్మం ఉందో తెలియదు.ఈ విషయం వేమూరి ఏనాడు తన కొత్తపలుకులో రాసుకోలేదు.తన ఎదుగుదలలో ఉన్న మర్మం ఏంటో? తను కష్టపడి ఈ స్థాయికి ఎలా వచ్చానో ప్రపంచానికి తెలిసేవిధంగా ఒకసారి తన కొత్తపలుకులో రాసి ఉంటే బాగుండేది.

ఆయన గొప్పతనాన్ని మిగతా పాత్రికేయులు ఆదర్శంగా తీసుకుని ప్రతీ ఒక్కరూ స్వంత పత్రికలు నెలకొల్పి వందల కోట్ల సామ్రాజ్యాన్ని నిర్మించుకుని ఉండేవారు.ఇంకో గమ్మత్తయిన విషయం ఏంటంటే పత్రికల నిర్వహణ లాభాలు తెచ్చే వ్యాపారం కాదు.నిజాయితీగా పత్రికలు నడిపితే ఏ పత్రికకు రూపాయి కూడా లాభం ఉండదు.నిత్యం లక్షలాది రూపాయలు నష్టపోవాల్సిందే.అయితే రాజకీయ నాయకులు తమకు నష్టం వచ్చినా తమకు ఓ మీడియా ఉండాలని వాటిని నష్టాలతో గట్టెక్కిస్తుంటారు.అయితే తాము నిజాయితీ,నిఖార్సు,దమ్మున్న మీడియా అంటూ ఆంధ్రజ్యోతి గురించి గొప్పలు చెప్పుకునే రాధాకృష్ణ అసలు పాత ఆంధ్రజ్యోతిని ఎంతకు కొనుగోలు చేశారు? అప్పుడు ఎంతమంది పెట్టుబడిదారులున్నారు?అందులో తన వాటా ఎంత? ఇప్పుడు పత్రిక లాభాల్లో ఉందా? ఉంటే సంవత్సరానికి ఎంత లాభం? అసలు తన పేరిట విద్యుత్ పవర్ ప్లాంట్ ఎలా వచ్చింది? ఇలా తన ఆర్థిక ఎదుగుదల గురించి పూర్తిగా కొత్తపలుకులో రాయలన్నది మెజార్టీ జనాల అభిప్రాయం.ఆంధ్రజ్యోతికి వేమూరి రాధాకృష్ణ సంపాదకుడు కాదు..ఆయన యజమాని.ప్రతీ వారం ఆయన రాసే కొత్తపలుకు ఓ జర్నలిస్టుగా కాకుండా ఓ సంపాదకుడిగా కాకుండా రాసేది కేవలం ఒక యాజమాని హెూదాలో మాత్రమే.అంటే రాధాకృష్ణ కథనాలు మీడియా స్వేచ్ఛ ముసుగులో యజమాని రాతలుగా మాత్రమే భావించాలి.ఒక పత్రికకు సంపాదకుడిగా ఎవరున్నా రాధాకృష్ణ మాదిరిగా ఇంతలా దిగజారి రాయరనేది ఏ జర్నలిస్టుని అడిగినా చెబుతారు.అసలు జర్నలిజం విలువలను,కట్టుబాట్లను పూర్తిగా దిగాజార్చిన వ్యక్తుల్లో ఆంధ్రజ్యోతి ఎండి రాధాకృష్ణదే ప్రథమ స్థానం అనేది జర్నలిస్ట్ సర్కిల్లో విన్పిస్తున్న టాక్.ఇదంతా ఎందుకు చెప్పాల్సి వస్తోందంటే వేమూరి రాధాకృష్ణ తన పత్రిక ఆంధ్రజ్యోతిలో గడిచిన ఆదివారం కొత్త పలుకు శీర్షికలో రాసిన కథనం జర్నలిజం ఏ స్థాయిలో ఓ వ్యక్తికి అమ్ముడుపోయిందో అర్థం చేసుకోవచ్చు.ఏపీ సీఎం చంద్రబాబు ప్రయోజనంతోనే వేమూరి రాధాకృష్ణ ప్రయోజనం ముడిపడి ఉంటుందనేది కాదనలేని సత్యం.నిత్యం చంద్రబాబును ఆకాశానికెత్తుతూ ఆయన ప్రత్యర్థులకి మరకలు అంటించడంలో వేమూరిని మించిన కావలి మరొకరు ఉండరంటే అతిశయోక్తి లేదుకావచ్చు. ఎందుకంటే ఈ వారం కొత్తపలుకులో వేమూరి వారు మాజీ సీఎం వైఎస్ జగన్ ఏపీ రాజధానిగా మచిలీపట్నం.. విజయవాడ..గుంటూరులను కలుపుతూ 'మావీగన్' అని చేసిన కొత్త ప్రతిపాదనపై శివాలెత్తిపోయారు.తాను జర్నలిస్టుని అని మరచిన వేమూరి ఓ రాజకీయ నేతగా విమర్శలు సంధించారు.రాజధానిగా అమరావతిగా కాకుండా ఇంకే ప్రతిపాదన వచ్చినా కనీసం దాని మంచీ చెడులను విశ్లేషించాల్సిన ఓ పాత్రికేయుడి ధర్మాన్ని మరచి వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డితోపాటు నేతల భార్యలను కించపరుస్తూ దారుణమైన వ్యాఖ్యలు చేశారు.వేమూరి రాధాకృష్ణ మహిళలపై ఇంత దారుణమైన వ్యాఖ్యలను సమర్థిస్తూ అక్కడి అధికార పార్టీ నేతలు మరింత హేళలనగా మాట్లాడుతూ నిరసనలు తెలిపిన వారిపై కేసులు బనాయిస్తుండటం చూస్తున్నాం.తమ పార్టీ నేతల భార్యల విషయంలో తప్పుడు వార్తలు రాశారంటూ వైసీపీ నేతలు చేస్తున్న నిరసనలపై పత్రికా స్వేచ్ఛపై దాడిగా చిత్రీకరించే పనిని కొందరు నేతలు తలకెత్తుకున్నారు.పత్రికా స్వేచ్ఛనా? లేక వేమూరి స్వేచ్ఛనా ? అనే ప్రశ్న వేయాల్సి ఉంది.పత్రికా స్వేచ్ఛ ముసుగులో ఏదైనా రాయొచ్చా? మహిళలను కించపర్చొచ్చా? అని వేమూరికి మద్దతు ఇస్తున్న ప్రముఖ రాజకీయ మేధావులు తెలపాలి.

చంద్రబాబుకు అండ్ బ్యాచ్‌కి ఏ చిన్న ముల్లు గుచ్చుకున్నా అప్పటివరకూ కలుగులో ఉన్న కొందరు మేధావులు బయటకొస్తారు.అసలు రాజధానిగా ఎక్కడ ఉండాలో? ఎక్కడ నిర్మించుకోవాలో అక్కడి ప్రజల అభీష్టం ప్రకారం ఉంటుంది. వానొస్తే అక్కడ నీళ్లను ఎత్తిపోయడానికే వందల కోట్ల రూపాయలను ఖర్చుచేయాల్సి వస్తోందని వస్తున్న విమర్శలను వేమూరి రాధాకృష్ణ అసలు విశ్లేషించరు.మా చంద్రబాబు ఏది చెబితే అదే బ్రహ్మాండం అంటారు.బాబు ఏపీకి ప్రత్యేక హెూదా అంటే ఔను నిజమేని వేమూరి భజన చేస్తారు..కాదు కాదు..ఏపీకి హెూదా వద్దు..ప్యాకేజీ ముద్దు అంటే నిజమే..ప్యాకేజీనే కరెక్ట్ అంటారు వేమూరి.ఇలా చంద్రబాబు పిల్లిని చూసి ఇది పులి అని అంటే ఔను బాబుగారు చెప్పారు..అది పిల్లికాదు..పులి అని వేమూరి రాధాకృష్ణ ప్రజలకు నమ్మకం కల్పిస్తారు.ఎవరైనా అది పులికాదు..పిల్లి అంటే వేమూరి రాధాకృష్ణ శివాలెత్తుతారు..అది పులే..పిల్లి ఎలా అవుతుంది? మా విజనరీ చంద్రబాబు చెప్పారు కావున అది ముమ్మాటికీ పులే..మీరంతా సైకోలు..నార్సిసిస్టిక్ అనే మానసిక వ్యాధితో బాధపడుతున్నారు అంటూ తీవ్ర రాతలను వేమూరి ప్రతీ వారం కొత్తపలుకులో హితబోధ చేస్తూనే ఉంటారు.ఈ వారం కూడా ఏపీ రాజధాని విషయంలో కూడా ఇలానే జరిగింది. అమరావతి కన్నా 'మావీగన్' బెటర్ అంటూ మాజీ సీఎం వైఎస్ జగన్ చేసిన ప్రతిపాదనపై జర్నలిజం కట్టుబాట్లను మీరడం కలకలం రేపుతోంది.గతంలో కూడా వేమూరి ఓ సైకియాట్రిస్ట్ అవతారమెత్తిన విషయం తెల్సిందే.ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి నార్సిసిస్టిక్ అనే మానసిక వ్యాధి ఉందని నిర్ధారించిన విషయం చూశాం. మరోసారి వేమూరి రాధాకృష్ణ న్యాయమూర్తిగా మారి వైఎస్ జగన్‌కి పదేండ్ల శిక్ష ఖాయం అంటూ తనే తీర్పులు ఇచ్చిన సందర్భాలు చూశాం.వేమూరి రాధాకృష్ణ తన ఆరాధ్య దైవం చంద్రబాబు కోసం ఏ అవతారమైనా ఎత్తగలడు..ఎంత భజన అయినా చేయగలడు.ఇందులో తప్పుపట్టాల్సిన అవసరం లేదు కావచ్చు.ఎందుకంటే చంద్రబాబు ఎదుగుదలతోనే తన ఎదుగుదల మిళితమైందనే కృతజ్ఞతా భావం కావచ్చు.సరే..బాబును ఎంత భజన చేసుకుంటే చేసుకోనీయండి..కానీ ఓ జర్నలిస్టుగా ఉండి మాజీ సీఎం,ఓ పార్టీ అధినేత,గణనీయమైన ఓటు బ్యాంకు ఉండి అత్యధిక ఫాలోయింగ్ ఉన్న నేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని పట్టుకుని నార్సిసిస్టిక్ అనే మానసిక వ్యాధి జగన్‌కి ఉన్నదని అనడమే కాక ఇప్పుడు ఏకంగా జగన్ మాటను గుడ్డిగా నమ్మే నేతలు, కార్యకర్తలు వెన్నెముక లేని వారంటూ జగన్ ఆదేశిస్తే వారి భార్యలను చెల్లిలిగా భావించి ఇంకొకరితో పెళ్ళి చేయడానికి కూడా వెనకాడరంటూ దారుణమైన వ్యాఖ్యలు చేయడం చూస్తే వేమూరి రాధాకృష్ణ జర్నలిజం ఏ స్థాయిలోకి దిగజారిందో అర్థం చేసుకోవచ్చు. నిర్లజ్జగా తన మీడియా స్వేచ్ఛపేరిట కొత్తపలుకులో వారం వారం రాసే వికారాలు చూస్తే సభ్యసమాజం తలదించుకుంటోంది.ఇంత దారుణంగా ఓ జర్నలిస్టు ప్రతిపక్ష పార్టీలపై కలం మాటున విషం కక్కడం వేమూరిలో వైఎస్ జగన్ మీద ఎంత ద్వేషం ఉందో అర్థం అవుతుంది.వేమూరి రాధాకృష్ణకు అలివి కాని అహంభావం ఉంది.ఆయన చేసే ఇంటర్వ్యూలు చూస్తే ఎవరికైనా ఈ విషయం అర్థమవుతుంది.ఓ సీఎంతో ఇంటర్వ్యూ చేసేటప్పుడు కాలు మీద కాలు వేసుకుని అహంకార పూరిత ప్రశ్నలు అడగటం చూస్తూనే ఉంటాం. కొత్తపలుకు పేరిట రాధాకృష్ణ రాస్తున్న రాతలు నీతిమాలిన జర్నలిజమే.ఇలాంటి జర్నలిజంతో వేమూరి రాధాకృష్ణ యావత్ పాత్రికేయ ప్రపంచాన్ని పతనావస్థకు చేర్చుతున్నారు.వాస్తవానికి ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పత్రికలు, మీడియా పనిచేయాలి.ప్రజాస మస్యల మీద నిజమైన వాస్తవిక కథనాలను ప్రచురిస్తే పాలకులు తప్పులను సరిచేసుకుని ప్రజలకు మేలు చేస్తారు.అదే జర్నలిజం.మరి వేమూరి రాధాకృష్ణ చేస్తున్నదేంటి? అటు అధికారంలో ఉన్నప్పుడు వైఎస్ జగన్ మీద నిత్య కథనాలను వండివార్చడం.. ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా అదే కథనాలు వండటం చూస్తున్నాం.మరి ప్రజాసమస్యల మీద అధికార పక్షాన్ని ప్రశ్నించాల్సిన మీడియాలు ప్రతిపక్షాల మీద విషం కక్కడం విడ్డూరమే.నిజానికి ఈ వారం కొత్తపలుకు వేమూరిని పూర్తిస్థాయిలో దిగజారుడు జర్నలిస్టుగా నిలబెట్టిందనే విమర్శ సర్వత్రా వ్యక్తమవుతోంది.అయితే ఏపీలో చంద్రబాబు పాలనలో అనేక ప్రకృతి విపత్తులు,ప్రమాదాలు, మానభంగాలు, నేరాలు జరుగుతున్న సందర్భంలో కావాలనే ప్రజల చర్చను వేరే వైపు మళ్ళించే ఎత్తుగడలో భాగంగానే ఈవారం కొత్తపలుకు శీర్షికలో మహిళలపై దిగజారిన వ్యాఖ్యలు చేయడం వెనక ఉన్న దురుద్దేశం అని కొందరంటున్నారు.ఉన్నది ఉన్నట్లుగా చెప్పాలంటే భారత దేశ రాజకీయ చరిత్రలో ఏ నాయకుడిని ఎత్తుకోనంతగా చంద్రబాబుని ఓ వర్గం మీడియా ఎంతలా భుజాలకెత్తకుంటున్నదో ఆశ్చర్యం కల్గించ కమానదు. ఇలా ఎంత డప్పుకొట్టుకున్నా తప్పుపట్టాల్సిన పనిలేదు.ఎందుకంటే తమ ఎదుగుదల..తమ నేతతోనే అనే సత్యాన్ని వేమూరి వారు బాగా వంటపట్టించుకున్నారు కాబట్టే తన కలాన్ని ఎటైనా వంచగలడు.ఎవరికైనా తాకట్టుపెట్టగలడు.అదే వేమూరి రాధాకృష్ణకి తెల్సిన జర్నలిజం అని అంటున్నారు.అయితే ఒక్కటి మాత్రం నిజం..ఇప్పటికే ఫోర్త్ ఎస్టేట్‌గా ఉన్న పాత్రికేయంపై ప్రజల్లో విశ్వసనీయత ఏమాత్రం లేదు.ఇలాంటి పరిస్థితుల్లో జర్నలిజంపై తూ..అని ఉమ్మేసే కార్యక్రమానికి వేమూరి రాధాకృష్ణ వేగంగా తన కలాన్ని ఉపయోగిస్తుండటం విశేషం.పత్రికా స్వేచ్ఛ ఉండాల్సిందే.అది కేవలం జర్నలిస్టులకు మాత్రమే. జర్నలిస్టుల ముసుగులో, నిష్పక్షపాత ముసుగులో నీతిని వీడి కలాన్ని తాకట్టుపెట్టే సంస్థలకు మాత్రం కాదు.కానీ దురదృష్టవశాత్తు నిజాయితీగా పనిచేస్తూ క్షేత్రస్థాయిలో అనేక దాడులు,కేసులను ఎదుర్కొంటున్న చిన్న చిన్న జర్నలిస్టుల పక్షాన ఏ రాజకీయ నేత,మేధావులు నోళ్లు తెరవరు.అదే వేమూరి వంటివారికి చీమకుట్టినా తమ కళ్లలో నీళ్లు నింపుకుని పత్రికా స్వేచ్ఛపై దాడలు తగదంటూ గొంతులు చించుకునే మేధావులు,నేతలు కోకొల్లలు.వారు చెప్పారు కాబట్టి అది పత్రికా స్వేచ్ఛపై దాడి అనుకోవాల్సిందే. ఇట్లాంటి దాడులను అందరం ఖండించాల్సిందే.ఏది నిరసనో..ఏది దాడో? జర్నలిజం పాఠాల్లో అర్థం వెతకాల్సిందే. మనం చేస్తే నిరసన.. ఇతరులు చేస్తే అది దాడి..దాడి అంటే మామూలు దాడి కాదు ..పత్రికా స్వేచ్ఛ మీదనే దాడి.ఇప్పుడు వేమూరి రాధాకృష్ణ రోత రాతలపై నిరసనలు కాదు అవి పత్రికా స్వేచ్ఛపై దాడులు. ఎందుకంటే మాజీ ఉప రాష్ట్రపతి వంటి వారు చెప్పారు కాబట్టి.

.............

మానసాని కృష్ణారెడ్డి, 9618616110

# మహిళ ప్రజా ప్రతినిధులను అవమాన పరుస్తున్న కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి

వాస్తవం : ఎల్లారెడ్డిపేట

పదిర గ్రామంలో శనివారం రోజున డబల్ బెడ్ రూమ్ ఇండ్ల యొక్క ప్రొసీడింగ్ కాపీలను పదిర గ్రామ సర్పంచ్ బోనాల మణెమ్మ కు.సమాచారం ఇవ్వకుండా ప్రభుత్వ పథకాలను ప ంపిణీ చేయడం ఎంతవరకు సమంజసం కేకే మహేందర్ రె డ్డి.ఇదేనా మీరు బీసీ మహిళ ప్రజా ప్రతినిధులకు ఇచ్చే గౌర వం . డబల్ బెడ్ రూమ్ ఇండ్ల యొక్క ప్రభుత్వ ప్రొసిడింగు లా? లేదా కాంగ్రెస్ పార్టీ ప్రొసీడింగులు? మహేందర్ రెడ్డి.ఇ టీవల కాలంలో వెంకటాపూర్ గ్రామంలో కూడా బీసీ మహిళ సర్పంచ్ కు.సమాచారం ఇవ్వకుండా డబల్ బెడ్ రూమ్ ఇళ్ల ను ప్రారంభించడం జరిగింది గ్రామాలలోని అధికారిక కా ర్యక్రమాలలో సర్పంచ్ సమాచారం ఇవ్వకుండా ప్రారంభించ డానికి మీరు ఎవరు ? సిరిసిల్ల నియోజకవర్గం ప్రజలు మి మ్మల్ని ఇప్పటికీ నాలుగు సార్లు ఓడించినప్పటికీ మీరు ఎలా అధికారిక కార్యక్రమాలలో పాల్గొంటారు.ఇదేనా మీరు గ్రా మాలలో మహిళా స ర్పంచులకు ఇవ్వాల్సిన గౌర వం ఇదేనా మహేందర్ రెడ్డి ప్రజాస్వామ్యంలో ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజా ప్రతిని ధులు మాత్రమే అధికారిక కార్యక్రమాలు పాల్గొ నాలని తెలియదా మహేందర్ రెడ్డి గారు.మహిళా ప్రజా ప్రతి నిధుల విషయంలో ఇలానే కొనసాగితే కాంగ్రెస్ పార్టీకి వచ్చే ఎన్నిక లలో డిపాజిట్ రాకుండా పోతుందని సిరిసిల్ల భారతీయ జ నతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతి రెడ్డి హెచ్చరించారు.



# మాజీ ఎమ్మెల్యే సుమన్ సమక్షంలో పలువురు BRS లో చేరిక



వాస్తవం : జైపూర్

మండల రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. జైపూర్ మండలానికి చెందిన పలువురు స్థానిక నాయకులు చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా సుమన్ పార్టీ కండువాలు కప్పి వారికి స్వాగతం పలికారు.పార్టీ సిద్ధాంతాలు, అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై పార్టీ లో చేరినట్లు కొత్త నాయ కులు తెలిపారు.గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండి పనిచే స్తామని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మాట్లాడుతూ మండలంలో బీఆర్ఎస్ ను మరింత బలంగా తీర్చిదిద్దేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూ చించారు. కొత్తగా చేరిన నాయకులతో పార్టీకి మరింత ఉ త్సాహం వచ్చిందని అన్నారు.బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో అ దువాల వెంకటేష్, గాడెపల్లి రాజయ్య, బల్ల శ్రీనివాస్, బల్ల ర వి కుమార్, కొండ సరేష్, కొత్తపల్లి లింగయ్య, చెల్లూరి తి రుపతి, కొండ కిరణ్, కొండ వెంకటేష్, జుమ్మిడి లింగయ్య, జాగటి రాజు కుమార్, బాసర్ల కుమార్ స్వామి, గనే మొక్కుల రాజ మొగిలి ఉన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బల్మూరి అరవిందరావు,నాయకులు తిరు పతి, సోషల్ మీడియా వారియర్ సుదర్శన్ మాజీ ఎంపిటిసి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

## పూలే స్ఫూర్తితో సమ్మెను ఉదృతం చేస్తాం

వాస్తవం : మంథని



శనివారం మంథని ఎన్.పీ.డీ.సీ.ఎల్ డి.ఈ కార్యాలయం ముందు సమ్మె శిబిరం వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే జ యంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.విద్యుత్ స ంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్లు ఆన్ మాండు,పీస్ రేట్ కార్మి కులు తమ న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరి ష్కరించాలని గత నాలుగు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా స మ్మె చేస్తున్నారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కార్మికులు అనేక సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలు తీసుకుంటూ కుటుంబాలని పోషించుకుంటున్నా రని వీరిని కనీసం ఉద్యోగులుగా చూడడం లేదని విమ ర్శించారు.విధి నిర్వహణలో తమ ప్రాణాలను పణంగా పె ట్టి ప్రజలకు సేవలు అందిస్తున్న విద్యుత్ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం విస్మరించడం బాధాకరమని అన్నారు.అత్యవసర పరిస్థితుల్లో రాత్రింబవళ్లు సమాజ క్షేమం కోసం పనిచేస్తు న్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకపోవడం విచారకరమని అన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం యూ నియన్ ప్రతినిధులతో చర్చలు జరిపి కార్మికుల సమస్యల ను పరిష్కరించి సమ్మెను విరమింప చేయాలని లేని పక్షం లో జ్యోతిరావు పూలే జయంతి స్ఫూర్తితో సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జి ల్లా అధ్యక్షులు గొర్రెంకల సురేష్,వ్యవసాయ కార్మిక సం ఘం జిల్లా ఉపాధ్యక్షులు ఏల్పుల సురేష్,బాబు రవి విద్యు త్ ఉద్యోగులు పాల్గొన్నారు.






# చదువుతోనే సామాజిక సమానత్వం

## హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి

## సామాజిక చైతన్యానికి నిదర్శనం పూలే దంపతులు

వాస్తవం : చిగురుమామిడి



మహాత్మా జ్యోతి రావు పూలే 199వ జయంతిని శనివారం ఉల్లంపల్లిలో సర్పంచ్ అలువాల శంకర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలోని నవాబుపేట లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పూలే జయం తి కార్యక్రమంలో నిర్వహించారు.కార్యక్రమంలో సర్పంచ్ గుల్ల రజిత రాజు,ఉప సర్పంచ్ ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,ప్ర జా ప్రతినిధులు పూలే చిత్ర పటానికి పూలు వేశారు,సుందర గిరిలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ జంగా శిరీషతో పా టు నాయకులు,వివిధ శాఖల అధికారులు జ్యోతిరావు పూలే విగ్రహానికి పూల మాలలు వేశారు.ఉల్లంపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న హుస్నాబాద్ మార్కె ట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి మాట్లాడుతూ భారత దేశంలో ఉన్న అన్ని అసమానతలు దూరం చేయడంలో మ హనీయుల కృషి ఎనలేనిదన్నారు.దేశంలో కుల వివక్ష పోవ డానికి ప్రజలందరు చదువుకుని సమానత్వంతో ముందుకు రావాలన్నారు.మహనీయులు నడిపిన దారిలో అందరూ నడి చి వారి ఆశయాలు సాధించాలన్నారు.మహనీయులను స్మరిం చుకోవడం దేశ ప్రజలుగా మనకు మహా భాగ్యమని కార్యక్ర మంలో పాల్గొన్న పలువురు నాయకులు,వివిధ శాఖల అధికా రులు అన్నారు.భారత దేశ చరిత్ర చూసుకున్నట్లయితే ప్రాచీన యుగం నవీన యుగం ఆధునిక యుగంగా చరిత్ర ఆధారా లతో తెలుస్తుందన్నారు. భారత దేశ నవీన కాలంలో పీడిత ప్రజల పట్ల సాంఘిక అస్పృశ్యత,దురాచారాలు అరికట్టే విధం గా పోరాటం చేసిన సామాజిక ఉద్యమ కారుడు జ్యోతిరావు పూలే అని గుర్తు చేశారు.సామాజిక చైతన్యానికి నిదర్శనం పూలే అని,సమాజంలో జరుగుతున్న కుల అస్పృశ్యత వాస్తవిక వాదాన్ని తెలియజేసిన మహనీయులను సమాజం దూరం చేసుకుంటుందని అన్నారు.ఈ సమాజంలో ప్రజలు మహనీ యులు చూపిన వాస్తవిక వాదాన్ని తెలుసుకోవాలన్నారు.దేశం లో ప్రజలకు సమానత్వ కావాలని,సమాజంలో కొనసాగుతు న్న కులతత్వం,అస్పృశ్యత, స్త్రీలపై అణచివేత రూపుమాపాలని పోరాటం చేసిన సామాజికవేత్త మహాత్మా జ్యోతి రావు పూలే అన్నారు.సాటి మనిషి పట్ల మరోవ్యక్తి ఎలాంటి స్వార్థం లేకుం డా చూస్తుందో అప్పుడే మహనీయులు కోరుకున్న నవ సమా జ నిర్మాణం ఏర్పాటవుతుందన్నారు.చదువుని సృష్టించే సంప ద ఉల్లంపల్లి గ్రామంలో పూలే దంపతులు,బాబాసాహెబ్ విగ్ర హాలను చూస్తే రావాలని విగ్రహాల దాత సుదగోని సుదర్శన్ అన్నారు.అందుకే గ్రామంలో మహనీయుల విగ్రహాలను ఏ ర్పాటు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్, తహశీల్దార్ ఎం రమేష్,ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్,మండల సర్పం చుల ఫోరం అధ్యక్షుడు మార్క రాజు,బొమ్మనపల్లి సర్పంచ్ కొంకట మౌనిక,లంబాడీపల్లె సర్పంచ్ సంపత్ రెడ్డి, పంచా యతీ కార్యదర్శి జ్యోతి,జిపిఓ,మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్,ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం నాయకుడు సా ంబారి కొమురయ్య,కాంగ్రెస్ పార్టీ ఉల్లంపల్లి అధ్యక్షుడు శివ కుమార్,సుందరగిరి అధ్యక్షుడు ఎనగందుల లక్ష్మణ్ వివిధ శాఖల అధికారులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులు సూచించిన విధంగా మాత్రమే మందులు విక్రయించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



వివిధ వ్యాధుల నియంత్రణకు వైద్యులు సూచించిన విధంగా మాత్రమే మందుల దుకాణాల నిర్వాహకులు మందులు విక్రయించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఔషధ నియంత్రణ పరిపాలన శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ర్యాలీని డ్రగ్స్ ఇన్స్పెక్టర్ చందన, ఈగల్ ఫోర్స్ సి.ఐ. రవికుమార్, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ప్రతినిధులు చంద్రశేఖర్, సుధాకర్ లతో కలిసి జెండా ఊపి ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మందుల దుకాణాల నిర్వాహకులు, వైద్యులు సూచించిన ప్రిస్క్రిప్షన్ ప్రకారం మాత్రమే ప్రజలకు మందులను విక్రయించాలని తెలిపారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా వైద్య సేవలు అందించడం జరుగుతుందని, నిష్ణాతులైన వైద్యులు ప్రభుత్వ ఆసుపత్రులలో అందుబాటులో ఉన్నారని తెలిపారు. ప్రజలు సొంత ఆలోచన ప్రకారం మందులు సిరప్ లు వినియోగించకూడదని, వైద్యులను సంప్రదించి వారి సూచన మేరకు మందులు వినియోగించాలని తెలిపారు. నార్కోటిక్, నిషేధిత డ్రగ్స్ విక్రయం, వినియోగంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, మందుల విక్రయంలో మందుల దుకాణాల నిర్వాహకులు సమిష్టిగా ఉండాలని, సరైన ప్రిస్క్రిప్షన్ లేకుండా ఎలాంటి మందులను విక్రయించకూడదని తెలిపారు. మందుల షాపుల నిర్వాహకులు సరైన అర్హత, అనుమతి తప్పనిసరిగా కలిగి ఉండాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో 7 పడకలతో ఏర్పాటు చేసిన డ్రగ్స్ డి – అడిక్షన్ సెంటర్ ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు వేదవ్యాస్, ఆర్.ఎం.ఓ. భీష్మ, వైద్యాధికారులతో కలిసి ప్రారంభించారు. మత్తు పదార్థాలకు అలవాటు పడిన వారిని సాధారణ స్థితికి తీసుకువచ్చేందుకు ఈ సెంటర్ ద్వారా వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇంటర్, డిగ్రీ, ఐ.టి.ఐ., ఇంజనీరింగ్, మెడికల్ కళాశాలల విద్యార్థులకు మత్తు పదార్థాలు, మద్యం వలన కలిగే నష్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని, అధ్యాపకులు, తల్లితండ్రులు పిల్లల ప్రవర్తనలో కలిగే మార్పులపై పర్యవేక్షించాలని, ప్రవర్తన మారిన పిల్లలను డి అడిక్షన్ సెంటర్ కు తీసుకురావాలని తెలిపారు. ఈ సెంటర్ నిర్వహణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక నిధులు కేటాయించడం జరుగుతుందని, స్వచ్ఛంద సంస్థలు డ్రగ్స్ నియంత్రణపై అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. మత్తు పదార్థాల రవాణా, విక్రయం అంశాలపై హెల్ప్ లైన్ నంబర్లు 14416, 1908 లలో సమాచారం అందించవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ సందర్భంగా వైద్య విద్యార్థులతో తాము జీవితంలో ఎలాంటి మత్తు పదార్థాలు తీసుకోబోమని ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులకు నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో వైద్యులు డా. సునీల్ కుమార్, డా. కిరణ్ కుమార్, నర్సింగ్ అధికారులు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమానత్వంకై మహాత్మా జ్యోతిబాపూలే చేసిన కృషి చిరస్మరణీయం

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య



సామాజిక న్యాయం, విద్యా విస్తరణ, సమానత్వం కోసం మహాత్మ జ్యోతిబాపూలే చేసిన కృషి చిరస్మరణీయమని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే జయంతిని పురస్కరించుకొని శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, వివిధ శాఖల అధికారులు, బి. సి. సంఘాల ప్రతినిధులతో కలిసి మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక న్యాయం, విద్యా విస్తరణ, సమానత్వం కోసం మహాత్మ జ్యోతిబాపూలే విశేష కృషి చేశారని తెలిపారు. పేదలు, మహిళలు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి అందించిన సేవలు అందరికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. మహనీయుల ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సమాజంలో సమానత్వం కోసం, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, వివిధ బి.సి. సంఘాల ప్రతినిధులు, వసతి గృహ సంక్షేమ అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతిని కుటుంబానికి భరోసా



### చేయూత మిత్ర ఫౌండేషన్

వాస్తవం : వీర్నపల్లి

వీర్నపల్లి మండలం మద్దిమల్ల గ్రామానికి చెందిన కడువ శ్రీబాబు యాదవ్ గారు వారం రోజుల క్రితం ఆకస్మికంగా మృతిచెందడం ఎంతో బాధాకరం. ఆయనకు ముగ్గురు చిన్న ఆడపిల్లలు ఉండగా, వారి కుటుంబ పరిస్థితి ఎంతో దయనీయంగా మారింది.ఈ క్లిష్ట సమయంలో మానవతా దృక్పథంతో చేయూత మిత్ర ఫౌండేషన్ అధ్యక్షులు కుంబాల సుధాకర్ రెడ్డి గారు ముందుకు వచ్చి, కుటుంబానికి 50 కిలోల బియ్యం మరియు ?1000 నగదు సహాయం అందించడం అభినందనీయం.ఈ కార్యక్రమంలో కుంబాల సుధాకర్ రెడ్డి గారు, దూస శ్రీనివాస్ గారు, బంధారపు లక్ష్మారెడ్డి గారు పాల్గొని తమ సాను భూతిని వ్యక్తం చేశారు.

## విద్య ప్రదాత మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఘనంగా నిర్వహణ

### అంబేద్కర్ భవన్‌లో జయంతి వేడుకలు

### బాలికల విద్యకు పునాది వేసిన మహానుభావుడు

### పూలే బాటలో నడవాలని పిలుపు

### మున్సిపల్ చైర్ పర్సన్ గంగిశెట్టి చందన రవి



వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

సమాజంలో వెనుకబడిన వర్గాలకు విద్యా వెలుగులు పంచిన మహానుభావుడు మహాత్మ జ్యోతిరావు పూలే. ఆయన చూపిన మార్గం నేటికీ ఆదర్శం అని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ గంగిశెట్టి చందనరవి అన్నారు. మహనీయుల జయంతోత్సవాల భాగంగా గజ్వేల్‌లోని అంబేద్కర్ భవన్‌లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గంగిశెట్టి చందనరవి ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో బాలికలకు విద్యను అందించేందుకు తొలి అడుగు వేసిన గొప్ప గురువు మహాత్మ జ్యోతిరావు పూలే అని పేర్కొన్నారు. తన భార్య సావిత్రిబాయి పూలేకు విద్య నేర్పించి, ఆ తర్వాత వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి విద్యను ఆయుధంగా ఉపయోగించిన మహోన్నత సంఘ సంస్కర్తగా ఆయన నిలిచారని వివరించారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కూడా పూలేను తన గురువుగా భావించారని గుర్తుచేశారు. అందరూ ఆయన ఆలోచనలను ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం కాంప్లెక్స్ అధ్యక్షుడు ఆటుకూరి రాములు, ప్రధాన కార్యదర్శి మస్కూరి కిష్టయ్య, కార్యదర్శి పంబాల సత్యనారాయణ, జయంతోత్సవాల చైర్మన్ తుమ్మ శ్రీనివాస్, వైస్ చైర్మన్ మైసా రాములు, సమన్వయ కమిటీ సభ్యులు చిప్పల యాదగిరి, మచపురం బాలనర్సయ్య, మైసా స్వామి, నిరుడు స్వామి, బైరము శివకుమార్, ఏలేశ్వరం మహేష్, మన్నె కృపానందం, నర్సింగరావు, గలేంక శ్రీనివాస్, నిరుడు తిరుపతి, మైసా విజయ్, రాజు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



వాస్తవం : అందోల్

అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు జోగిపేట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోనిహనుమాన్ చౌరస్తా లో బహుజన నాయకులు పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.అన్ని రాజకీయ పార్టీల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చాపల వెంకటేశం, సార శ్రీధర్, ఎ.శంకరయ్య, పిట్ల లక్ష్మణ్, పి. దుర్గేశ్, మొగులయ్య, దాసరి దుర్గేష్, సంజీవయ్య, చందర్ నాయక్, మల్లేశం, కొత్త శ్రీశైలం, రఫిక్, పద్మారావు, కొనింటి రాజు, శివ కుమార్, లింగం తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే సామాజిక విప్లవ పితామహుడు

వాస్తవం : మంథని

మంథని పట్టణంలో గాంధీ చౌక్ లో రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాలతో మండల అధ్యక్షులు అయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సంధర్బంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ కార్యక్రమన్నీ ఉద్దేశించి నాయకులు మండల పార్టీ అధ్యక్షులు అయిలి ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న,ఎలక్ట్రిసిటీ బోర్డ్ మెంబర్ శశిభూషణ్ కాచే,ఆర్టిఏ మెంబెర్ మంథని సురేష్,కౌన్సిలర్ ఎరుకల ప్రవంతి రమేష్ బాబు,మాజీ సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్,వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్,సర్పంచ్ జాడి రామస్వామి,ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం,బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ జీ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అజీమ్ ఖాన్,ఆకుల కిరణ్ యూత్ కాంగ్రెస్ మాజీ మండల యూత్ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంథని రాకేష్,మాజీ ఎంపిపి కొండ శంకర్,యూత్ కాంగ్రెస్ నాయకులు డిగంబర్ మాట్లాడుతూ భారతదేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా,మహిళా విద్య,సమానత్వం కోసం పోరాడిన అగ్రగామి మహాత్మా జ్యోతి రావు పూలే అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా,సత్యశోధక సమాజ స్థాపకునిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం.కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ నాయకత్వంలో బిసి డిక్లరేషన్ బిల్లును 100% దానిని ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని అన్నారు.విద్యే ఆయుధం విద్య లేకపోతే మతి పోతుంది,మతి లేకపోతే నీతి తప్పుతుంది,నీతి లేకపోతే గతి తప్పుతుంది" అని నమ్మిన వ్యక్తి పూలే,సమాజంలో మార్పు కేవలం విద్య ద్వారానే సాధ్యమని ఆయన చాటిచెప్పారని నాయకులు అన్నారు.మహిళా విద్యకు నాంది 1848లో పూణేలో బాలికల కోసం దేశంలోనే మొదటి పాఠశాలను ప్రారంభించరనీ,తన భార్య సావిత్రిబాయి పూలేను విద్యావంతురాలిని చేసి,ఆమెను దేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దిన ఘనత ఆయనదే.1873లో 'సత్యశోధక సమాజ్'ను స్థాపించి,సామాజిక సమానత్వం , హేతువాదం,కుల నిర్మూలన కోసం బలమైన పునాదులు వేశారు.రైతుల పక్షపాతి రైతుల కష్టాలను,వారిపై జరుగుతున్న దోపిడీని నిరసిస్తూ ఆయన అనేక పోరాటాలు చేశారు.ఆయన రాసిన 'గులాంగిరి'గ్రంథం అణచివేతకు వ్యతిరేకంగా ఒక గొప్ప సామాజిక ఆయుధంగా నిలిచింది.సమాజానికి ఆయన చేసిన అసమాన సేవలను గుర్తించి 1888లో ప్రజలు ఆయనకు 'మహాత్మా' అనే బిరుదును ప్రసాదించారు."దళిత, వెనుకబడిన వర్గాల హక్కుల కోసం పోరాడటమే కాకుండా,సమసమాజ స్థాపన కోసం కృషి చేసిన పూలే ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం,ఆయన వేసిన బాటలోనే డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వంటి మహనీయులు సామాజిక విప్లవాన్ని ముందుకు తీసుకెళ్లారు.అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే,దేశాభివృద్ధికి మహిళా పూలే ఆశయ సాధనే లక్ష్యం,సామాజిక విప్లవ యోధుడు మహాత్మా పూలేకు ఘన నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు,సర్పంచులు,ప్రజా ప్రతినిధులు,సీనియర్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాసేవలో లావణ్యకు మరో మైలురాయి

**రామగిరి నంబమ్మ కన్నం బొందయ్య జ్ఞాపకార్థంగా చలివేంద్రం ఏర్పాటు. మండుటెండల్లో ప్రయాణికులకు చలివేంద్రం సేవా తపనకు నిలువెత్తు నిదర్శనం**

వాస్తవం : గోదావరిఖని ప్రతినిధి

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని ముస్త్యాల గ్రామంలో మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య మరోసారి తన సేవాభావాన్ని చాటుకున్నారు. మండుటెండల్లో ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, గోదావరిఖని--మంథని ప్రధాన రహదారిపై గత ఐదు సంవత్సరాలుగా, చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ఆదర్శంగా నిలిచారు. ప్రయాణికులకు ఈసారి కూడా చలివేంద్రం ఏర్పాటు చేయడంతో హర్షం ఓపెన్ చేశారు.మంథని--కాళేశ్వరం మార్గంలో రోజూ వందలాది మంది ప్రయాణించే ఈ రహదారిపై తాగునీటి సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గుర్తించిన లావణ్య, వెంటనే స్పందించి చలివేంద్రం ఏర్పాటు చేయడంతో ప్రయాణికులు, గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జ్ఞాపకార్థంగా సేవా కార్యక్రమం రామగిరి నంబమ్మ, కన్నం బొందయ్యల జ్ఞాపకార్థంగా ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం విశేషం. ఈ సేవా కార్యక్రమం ద్వారా వారికి ఘన నివాళి అర్పించినట్టయింది. సేవలో ముందుండే నాయకత్వం ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కారం చూపడంలో లావణ్య ఎప్పుడూ ముందుంటారని గ్రామస్థులు ప్రశంసిస్తున్నారు. ఎండల తీవ్రత మధ్య దాహార్తిని తీర్చేందుకు చేసిన ఈ ప్రయత్నం, ఆమె ప్రజాసేవ పట్ల ఉన్న నిబద్ధతను మరోసారి స్పష్టం చేసింది. ప్రశంసల వర్షం,ఈ కార్యక్రమాన్ని స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు అభినందిస్తూ, లావణ్య సేవా తపనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల కోసం ఎప్పుడూ ముందుండే నాయకురాలిగా ఆమెకు మరింత పేరు ప్రతిష్ఠలు రావాలని ఆకాంక్షించారు.




# ఐకే గనుల్లో సమగ్ర సేఫ్టీ తనిఖీలు

**జీరో హామ్ లక్ష్యంపై దృష్టి జీఎం రఘు కుమార్**

వాస్తవం : జైపూర్

జైపూర్,...సింగరేణి బెల్లంపల్లి రీజియన్ జీఎం (సేఫ్టీ) కే. రఘు కుమార్ ఐకే గ్రూప్ పరిధిలోని ఐకే ఓసీ, ఐకే 1ఏ గనుల్లో ఆకస్మికంగా సమగ్ర సేఫ్టీ తనిఖీలు నిర్వహించారు. ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏ.వి. రెడ్డితో కలిసి గనులలో జరుగుతున్న పనితీరును విభాగాల వారీగా పరిశీలించి పలు కీలక సూచనలు చేశారు.ముందుగా ఐకే 1ఏ గనిలో ప్రస్తుతం కొనసాగుతున్న మూడో సీం ఉత్పత్తి విధానాన్ని సమీక్షించారు. ఉత్పత్తి ప్రక్రియలో పాటించాల్సిన భద్రతా ప్రమాణాలు, యంత్రాల వినియోగంలో జాగ్రత్తలు, కార్మికుల పని విధానాలను క్షుణ్ణంగా పరిశీలించారు. రెండో సీంలో త్వరలో ఉత్పత్తి ప్రారంభం కోసం చేపడుతున్న అభివృద్ధి పనులు, గాలి ప్రసరణ (వెంటిలేషన్) ఏర్పాట్లు, భూగర్భ భద్రత అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు.గనిలో పనిచేస్తున్న వెల్డర్లు, సాంకేతిక సిబ్బంది తప్పనిసరిగా రక్షణ పరికరాలు వినియోగించాలని ఆదేశించారు. ప్రమాదాల నివారణకు ప్రతి ఉద్యోగి పీపీఈ (పర్సనల్ ప్రొటెక్టివ్ ఎక్విప్‌మెంట్) నిబంధనలు కచ్చితంగా పాటించాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. సంస్థ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న "జీరో హామ్" లక్ష్యాన్ని సాధించాలంటే భద్రత విషయంలో రాజీపడకూడదన్నారు.తదుపరి ఐకే ఓసీ గనిలో డ్రిల్లింగ్, బ్లాస్టింగ్ కార్యకలాపాలను పరిశీలించారు. ఇవి అన్ని నిర్దేశిత సేఫ్టీ మార్గదర్శకాలకు అనుగుణంగా జరుగుతున్నాయా అనే దానిపై ప్రత్యేకంగా తనిఖీ చేశారు. పేలుళ్ల సమయంలో భద్రతా దూరాలు, హెచ్చరిక సంకేతాలు, సమయపాలన వంటి అంశాలను అధికారులు కచ్చితంగా పాటించాలని సూచించారు.గనుల్లో వినియోగిస్తున్న భారీ వాహనాల ఫిట్‌నెస్‌పై అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా డంపర్లు, లోడర్లు వంటి వాహనాల చక్రాల మరమ్మత్తులు గాలి పూర్తిగా తీసిన తర్వాతే చేపట్టాలని స్పష్టం చేశారు. వాహనాల నిర్వహణలో నిర్లక్ష్యం ప్రాణాంతక ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు.ఈసారి ఎండల తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో కార్మికుల ఆరోగ్యం పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీటి సౌకర్యం, విశ్రాంతి విరామాలు, వేడి ప్రభావాన్ని తగ్గించే ఏర్పాట్లు కల్పించాలని అధికారులకు ఆదేశించారు.ఈ తనిఖీలో ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏ.వి. రెడ్డి, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ విజయ్ కుమార్, ప్రాజెక్ట్ మేనేజర్ ఎం. నాగన్న, మేనేజర్ (ఆపరేషన్స్) జి. శంకర్, పిట్ ఇంజనీర్ ఆర్. భీమన్న, బ్లాస్టింగ్ ఇన్‌చార్జ్ ఏ. కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# అన్నదాన సత్రం నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి



### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
### వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అన్నదాన సత్రం నిర్మాణ పనుల పరిశీలన

వాస్తవం : వేములవాడ

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అన్నదాన సత్రం నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని ఆర్ అండ్ బి అధికారులను రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ నూతన అన్నదాన సత్రం పనులు కొనసాగుతుండగా, శనివారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఆర్ అండ్ బీ సీఈ రాజేశ్వరరెడ్డి ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. క్షేత్రస్థాయిలో పనులు పరిశీలించి.. అధికారులకు పలు సూచనలు చేశారు.ఈపరిశీలనలో ఆర్ అండ్ బి ఈఈ నరసింహాచారి, డీఈ శాంతయ్య, ఆలయ ఇంచార్జి ఈవో అంజనా రెడ్డి, డీఈ రఘునందన్, తహసీల్దార్ జయంత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కళాకారులకు ప్రభుత్వం ఆదుకోవాలి



### రాష్ట్ర కన్వీనర్ కళా తపస్వి యెల్ల పోశెట్టి

వాస్తవం : చందుర్తి

ఉద్యమకాల కారులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర కన్వీనర్ కళా తపస్వి యెల్ల పోశెట్టి కోరారు. కళా సంస్కృతిని కనుమరుగు కాకుండా కాపాడాలని కోరారు. ప్రభుత్వం ఉద్యమ కళాకారులకు పింఛను కల్పించాలని కోరారు.చందుర్తి మండలం రామన్నపేట గ్రామం హనుమాన్ దేవాలయం వద్ద శుక్రవారం రాత్రి శ్రీ మహాభారత రంగస్థల కళాకారులచే చిరుతల రామాయణ నాటక కళా ప్రదర్శన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యెల్ల పోశెట్టి, రామన్నపేట గ్రామ సర్పంచ్ పోతురాజు భారతి నగేష్, ఉపసర్పంచ్ బాసోజి వేణు,పాలకవర్గం సభ్యులు సమక్షంలో శ్రీ మహాభారత నాటకం ముగించారు. ఈ కార్యక్రమంలో చందుర్తి గ్రామ సర్పంచ్ పులి సత్యం గౌడ్, ఉద్యమ కళాకారుల ఉత్తర తెలంగాణ కన్వీనర్ బొడ్డు రాములు, సాధు సజ్జన భజన మండలి నిర్వాహకులు మర్రి మల్లేశం, రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షుడు కనపర్తి హనుమాండ్లు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి సంపత్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నరసింగోజు రవీంద్ర చారి, లక్ష్మీ, కళ, సంతోష్, అతికం రాజేశం, శంకరయ్య, పాలేరు బుర్ర చంద్రకర్, పంజాల రాజు, కొమురవెల్లి,ఎర్ర రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిబా పూలే ఆశయాలను, ఆలోచనలను ఆచరించాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
### సామాజిక అసమానతనలు తొలగించడమే పూలే ఆశయం
### మహాత్మ జ్యోతిబా పూలే 200వ జయంతి వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



వాస్తవం : పెద్దపల్లి ప్రతినిధి

శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మ జ్యోతిబా పూలే 200వ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణులతో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి,జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,మన దేశం అభివృద్ధి చెందాలంటే మహాత్మ జ్యోతిబా పూలే ఆశయాలను,ఆలోచనలు మనమందరం ఆచరిస్తూ అమలు చేస్తూ దేశ అభివృద్ధిని సాధించవచ్చు అని,సమాజంలోని అసమాన తలను తొలగించవచ్చని కలెక్టర్ అన్నారు.సామాజిక సమానత్వం సాధన కోసం జ్యోతిబా పూలే అప్పటి సమాజంలో పోరాటం చేశారని, ఆ స్ఫూర్తి మనమంతా తీసుకోవాలని,సామాజిక అసమానతలు దూరమయ్యేందుకు మన వంతు కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.బాలికల విద్యపై పూలే దంపతులు చిత్తశుద్ధితో పనిచేశారని,స్త్రీలు విద్యా వంతులు కావాలని ఆకాంక్షించారని తెలిపారు.అంతకంటే ముందు పెద్దపల్లి లోని మహాత్మా జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థిని లు కూచిపూడి నృత్యం ప్రదర్శన చేసి అలరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి జే. రంగా రెడ్డి,కలెక్టరేట్ పరిపాలన అధికారి బి.ప్రకాష్ ప్రకాశ్, వివిధ బీసీ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు,జిల్లా అధికారులు,ఉద్యోగులు,తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక అంతరాలపై పోరాడిన విప్లవకారుడు జ్యోతిరావు పూలే

### పూలే స్ఫూర్తితో యువత ఉద్యమించాలి
### వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు



వాస్తవం : చర్ల

సామాజిక అంతరాలపై పోరాడిన విప్లవకారుడు జ్యోతిరావు పూలే స్ఫూర్తితో యువత ఉద్యమించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు, శనివారం నాడు బీ ఎస్ రామయ్య భవన్ లో జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు, పూలే చిత్రపటానికి మచ్చ వెంకటేశ్వర్లు పూలమాల వేసి నివాళులు అర్పించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రమ దోపిడి ,కుల వ్యవస్థకు వ్యతిరేకంగా ఉద్యమించిన గొప్ప నాయకుడని కొనియాడారు.సమాజంలో ఒక వర్గం మరొక వర్గాన్ని దోచుకోవడాన్ని వ్యతిరేకించారు,పూలే తన 'గులాంగిరి' పుస్తకంలో, కుల వ్యవస్థ అనేది కేవలం ఒక సామాజిక ఆచారం మాత్రమే కాదని, అది అట్టడుగు వర్గాల (శూద్రులు మరియు అతిశూద్రుల) శ్రమను దోచుకోవడానికి నిర్మించబడిన ఒక పకడ్బందీ వ్యవస్థ అని వివరించారన్నారు,ఉత్పత్తిలో భాగస్వాములైన రైతులు మరియు కార్మికులు దోపిడీకి గురవుతున్నారని ఆయన ఆనాడే గుర్తించారన్నారు,భూస్వామ్య వ్యవస్థపై తిరుగుబాటు పూలే కేవలం ఆధ్యాత్మిక సంస్కర్త మాత్రమే కాదు, ఆయన ఒక రైతు పక్షపాతి. అప్పటి జమీందారీ మరియు భూస్వామ్య వ్యవస్థలో రైతులు పడుతున్న ఇబ్బందులను, వడ్డీ వ్యాపారుల దోపిడీని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. 'రైతు కొరడా' (శెట్కారాయచ్చ అసూద్ ) అనే గ్రంథంలో రైతుల ఆర్థిక స్థితిగతులను విశ్లేషిస్తూ, వారి విముక్తి కోసం పోరాడాలని పిలుపునిచ్చారన్నారు,మార్క్సిజం ప్రపంచ వర్గ పోరాటాల గురించి వివరిస్తే పూలే భారత దేశంలోలోని కుల,వర్గ సమస్యల పై పోరాటాలను నిర్మించాడన్నారు.పూలే స్ఫూర్తితో యువత ఉద్యమించాలన్నారు, 1873లో ఆయన స్థాపించిన సత్యశోధక్ సమాజ్ అణచివేతకు గురవుతున్న వారందరినీ ఒకే వేదికపైకి తెచ్చిందన్నారు, ఇది మతపరమైన ఆధిపత్యాన్ని సవాలు చేస్తూ, మానవులందరూ సమానమే అనే సూత్రాన్ని ప్రచారం చేసింది. దళిత, బహుజన మరియు వెనుకబడిన వర్గాల ఏకీకరణ ద్వారా సామాజిక మార్పును ఆశించడం అనేది వర్గ పోరాట స్ఫూర్తికి ప్రతిరూపమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటీయు జిల్లా అధ్యక్షులు కొలగాని బ్రహ్మాచారి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ నాయకులు మచ్చ రామారావు,తోటమల్ల రమణమూర్తి,ఎడెల్లి గణపతి, మచ్చ వీరభద్రం,కొంగూరు రమణ,కొంగూరు సత్యం,తోటమల్ల విజయ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు బి.నవీన్,బందెల చంటి, దొడ్డి హరి నాగవర్మ,ఐద్వా మండల కార్యదర్శి పొడుపుగంటి సమ్మక్క, గణేష్ ఆటో యూనియన్ అధ్యక్షులు పామర్ బాలాజీ,వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షురాలు షారోని, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం మండల నాయకురాలు వరదల వరలక్ష్మి పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ పూలే జయంతి



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం సనుగుల గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతిని ఘనంగా నిర్వహించారు. వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్కూరి ముఖేష్ మాట్లాడుతూ ...మహాత్మ జ్యోతిభా పూలే భారతదేశంలోని ప్రముఖ సామాజిక సంఘ సంస్కర్త, విద్యావేత్త, సమానత్వ సాధకుడని, ఆయనను "మహాత్మ" అని గౌరవంగా పిలుస్తారని అన్నారు.ఈ కార్యక్రమం పాఠశాల ఉపాధ్యాయులు మేకల పద్మ, కోరెపు శ్రీనివాస్, నాతరి నాగమణి, చింతల హరిప్మ, ఏగోళం మాధవి,యాస నవ్య, అయేషా, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతుల నుండి బలవంతపు భూసేకరణ ఆపాలి

## రైతు సంఘం రాష్ట్ర నాయకులు గొల్లపల్లి జయరాజ్



వాస్తవం : సంగారెడ్డి

ఈరోజు ఆల్ ఇండియా కిసాన్ సభ ఏర్పడి 90 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సంగారెడ్డి లోని సుందరయ్య భవన్లో తెలంగాణ రైతు సంఘం జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర నాయకులు జయరాజు,జిల్లా అధ్యక్షులు రాజయ్య మాట్లాడుతూ. 1936లో ఆల్ ఇండియా కిసాన్ సభ ఏర్పడి నాటి నుండి నేటి వరకు రైతుల కోసం అనేక పోరాటాలు నిర్వహించి చట్టాలను సాధించుకోవడం జరిగిందని. భూ సంస్కరణ చట్టం వల్ల అనేక మంది పేద రైతులకు ప్రభుత్వ భూములు ఇవ్వడంతో వారు జీవనోపాధి పొందినారు. రైతుల హక్కుల కోసం నిరంతరం వారి పక్షాన పోరాడుతున్న సంఘం రైతు సంఘం అని వారు అన్నారు. పోరాడి సాధించుకున్న భూములను ప్రభుత్వాలు అభివృద్ధి పేరుతో. రైతులకు తగినంత నష్ట పరిహారం చెల్లించకుండా, రైతులకు భయభ్రాంతులకు గురి చేస్తూ అధికారులు భూములు తీసుకోవడం తగదని, వారు హెచ్చరించారు, ఇప్పటికైనా ప్రభుత్వం స్వీకరిస్తున్న భూములకు ఇప్పుడున్న మార్కెట్ విలువ ప్రకారం మూడింతలు నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు, పట్టా పాస్ బుక్కు లేని పేద రైతులందరికీ వెంటనే పాస్బుక్కులు మంజూరు చేయాలని. సబ్సిడీ విత్తనాలు ఎరువులు. యంత్రాలు ఇవ్వాలని. స్వామినాథన్ సిఫారసులు అమలు చేయాలని. ఎన్నికలలో రైతులకు ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీని వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో. రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రమేష్ గౌడ్, నాయకులు మాణిక్,ఉపాధ్యక్షులు మల్లారెడ్డి. నాయకులు విష్ణు, యాదయ్య. హనుమంతు, లక్ష్మణ్. విష్ణువర్ధన్ గౌడ్. తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి ఘనంగా నిర్వహణ



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం మహనీయుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులు, నాయకులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, సభ్యులు, కళాకారులు, మేధావులు మరియు అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.పూలే జయంతి ఉత్సవా న్ని విజయవంతం చేసినందుకు పాల్గొన్న ప్రతి ఒక్కరికీ నిర్వా హకులు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజల వద్దకే విద్యుత్ అధికారులు, ప్రజా బాట



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

రాజన్న సిరిసిల్ల జిల్లా అన్ని మండలకార్యక్రమం ద్వారా సమస్యల పరిష్కారం... ఎన్పీడీసీఎల్ రాజన్న సిరిసిల్ల సూపరింటెండింగ్ ఇంజనీర్ బి. బిక్షపతి...ప్రజల వద్దకే విద్యుత్ అధికారులు వెళ్లి వారి విద్యుత్ సమస్యలను నేరుగా క్షేత్రస్థాయిలో అర్థం చేసుకుని తక్షణ పరిష్కారం అందించేందుకు ప్రజా బాట కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎన్పీడీసీఎల్ రాజన్న సిరిసిల్ల సూపరింటెండింగ్ ఇంజనీర్ బి. బిక్షపతి తెలిపారు. శనివారం ఎల్లారెడ్డి పేట సెక్షన్ లోని దుమాల గ్రామంలో ప్రజాబాట కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్ ఎన్. అంజయ్యతో కలసి హాజరై రైతులతో నేరుగా మాట్లాడారు.ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ గ్రామంలోని రైతుల సమస్యలను విన్నారు. ఫీల్డ్ స్థాయిలో ఎదురవుతున్న సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.అలాగే రైతులకు యూనిఫైడ్ సర్వీస్ లైన్ ఛార్జీలు (ఖరాజు)గురించి ఇతర 17 జిల్లాల మాదిరిగానే సిరిసిల్లలో కూడా ఖరాజు విధానాన్ని అమలు చేస్తున్నామని , దీనివల్ల సర్వీస్ కనెక్షన్ ఛార్జీలు సరళతరం చేయబడ్డాయని చెప్పారు. గతంలో వినియోగదారులు చెల్లించే ?20,000 నుండి ?60,000 వరకు ఉన్న రా=జ ఛార్జీలను రద్దు చేశామని, వ్యవసాయ కనెక్షన్ల కోసం కేవలం కిలోవాట్‌కు ?1,000 మాత్రమే చెల్లించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులు తమ సమస్యలను నేరుగా అధికారులకు తెలియజేసుకునే అవకాశం కల్పించినందుకు ఆనందం వ్యక్తం చేశారు.అధికారులు ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని కోరారు.

# యూత్ అధ్యక్షుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



వాస్తవం : రామగిరి

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు మన్నాల రాహుల్ కుటుంబాన్ని శనివారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శించారు.ఇటీవల రాహుల్ తండ్రి సాయిలు అకాల మరణం చెందాడు. సాయిలు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు,మండల పార్టీ అధ్యక్షుడు శంకేషి రవీందర్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ,కార్పొరేటర్ రాజా గౌడ్,గ్రామ అధ్యక్షుడు భాద్రపు ప్రశాంత్,సందేవెన కుమార్,పానగంటి వీరేశం,దామెర.శ్రీనివాస్, కొప్పూరి సురేష్,ముడుసు నర్సయ్య,బండ్ర శంకర్,రమేష్,మన్నాల సతీష్ పాల్గొన్నారు.

# ఎన్టీపీసీలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



వాస్తవం : జైపూర్

జైపూర్:...సింగరేణి యాజమాన్యం ఆదేశాల మేరకు ఎస్టీపీపీలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్టీపీపీ ఈడీ సి.హెచ్. చిరంజీవి పాల్గొన్నారు. ఓపెన్ ఆడిటోరియంలో జరిగిన ఈ వేడుకల్లో ముందుగా ఈడీ చిరంజీవి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అధికారులు, ఉద్యోగులు పూలు సమర్పించి గౌరవం తెలియజేశారు. తరువాత ఈడీ, జీఎంలు కలిసి కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా ఈడీ చిరంజీవి మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే భారతదేశంలోని అగ్రగణ్య సామాజిక సంస్కర్త, విద్యావేత్త అని కొనియాడారు. 1848లో పూణేలో తన భార్య సావిత్రిబాయితో కలిసి బాలికల కోసం తొలి పాఠశాల స్థాపించి స్త్రీ విద్యకు పునాది వేశారని తెలిపారు. సత్యశోధక సమాజ్ స్థాపించి కుల వివక్ష, మూఢనమ్మకాల నిర్మూలనకు కృషి చేశారని అన్నారు. వితంతు పునర్వివాహాలను ప్రోత్సహిస్తూ, బాల్య వివాహాలను వ్యతిరేకిస్తూ, అస్పృశ్యత నిర్మూలనకు జీవితాంతం పోరాడిన మహనీయుడని పేర్కొన్నారు. 'గులామగిరి', 'శేత్కర్యాంచ అసూడ్', 'సర్వజనిక్ సత్యధర్మ' వంటి రచనల ద్వారా సమాజంలోని దురాచారాలను ప్రశ్నించారని వివరించారు. వెనుకబడిన వర్గాలు, మహిళల అభ్యున్నతికి చేసిన సేవలకుగాను ఆయనకు 'మహాత్మా' బిరుదు లభించిందని తెలిపారు.పూలే జయంతి సందర్భంగా నిర్వహించిన క్విజ్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జీఎం ఎం. నరసింహారావు, జీఎం (పీసీఎస్ & ఓ అండ్ ఎం) ఎం. మదన్‌మోహన్, ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ సత్యనారాయణ, సీఎంఓఏఐ బ్రాంచ్ అధ్యక్షుడు పంతుల, పవర్ ప్లాంట్ హెడ్ అఖిల్ కపూర్, డీజీఎం (పర్సనల్) డి. కిరణ్ బాబు, బీసీ లైసన్ ఆఫీసర్ వీరబ్రహ్మం, బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ మెరుగు రాకేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్. విజయ్ కుమార్, ఎస్సీ లైసెనింగ్ ఆఫీసర్ జనగామ శ్రీనివాస్, ఎస్టీ ప్రతినిధి బానోతు రాము తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు



వాస్తవం : ముప్కాల్

బడుగు, బలహీన వర్గాల ఆశ జ్యోతి, అంటరాని తనాన్ని దూరం చేసిన సామాజిక సంస్కర్త, మహిళ విద్యాభివృద్ధికై పునాదులు వేసిన నిత్యా స్ఫూర్తిదాత మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలను శనివారం రోజు ముప్కాల్ గ్రామపరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని వేంపల్లి, నాగంపేట్, కొత్తపల్లి తదితర గ్రామాల్లో జ్యోతిబా పూలే జయంతి కార్యక్రమాలు ఆయా సర్పంచులు గ్రామపంచాయతీ కార్యాలయంలో చేపట్టారు. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో సైతం విద్యార్థుల మధ్య నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామపరిరక్షణ సమితి సభ్యులు, ఆయా గ్రామాల సర్పంచులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు..

# అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ కార్యక్రమం



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని 4వ అంగన్వాడి కేంద్రంలో శనివారం పోషన్ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. ఆరోగ్యంగా ఉండాలంటే తీసుకోవాల్సిన ఆహారం గురించి వివరించారు. అలాగే పిల్లలు గర్భిణీలు బాలింతలు ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని, నీరు ఎక్కువగా తీసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ మాందల శారద ఆరోగ్యలక్ష్మి కమిటీ సభ్యులు గర్భిణిలు బాలింతలు పిల్లల తల్లులు అంగన్వాడీ టీచర్ సంధ్య పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు



వాస్తవం : మాడుగులపల్లి

కన్నేకల్ గ్రామపంచాయతీలో మహాత్మ జ్యోతిరావు పూలే 199 వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం సర్పంచ్ సర్నాల నాగరాజు మాట్లాడుతూ మన దేశ చరిత్రలో ఒక గొప్ప రోజు అన గారిన వర్గాల ఆశాజ్యోతి స్త్రీ విద్యకు మార్గదర్శకుడు సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని జరుపుకోవడం మనందరికీ గర్వకారణమని అంటరానితనం కుల వివక్ష వంటి సామాజిక రుగ్మతలు సమాజాన్ని పీడిస్తున్న కాలంలో అనగారిన వర్గాలకు ఆత్మగౌరవాన్ని అందించిన మహనీయుడు విద్య లేనివాడు వివేకం లేనివాడు అవుతాడని నమ్మి తన భార్య సావిత్రిబాయి పూలే తో కలిసి బాలికల కోసం పాఠశాలలు స్థాపించి విద్యా విప్లవానికి నాంది పలికారని కొనియాడారు. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక విప్లవ కారుడు



## మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి

వాస్తవం : వేములవాడ

భారతదేశ ఆధునిక యుగ వైతాళికుడు, దేశ ప్రప్రథమ సామాజిక తత్వవేత్త, గాంధీ కంటే ముందే మహాత్ముడిగా జన నీరాజనాలందుకున్న విశిష్ట మూర్తి మహాత్మా జ్యోతిబాపూలే 199వ జయంతి సందర్భంగా వేములవాడ పట్టణంలోని న్యూ అర్బన్ కాలని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు దుర్శెట్టి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్ వాడీ ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, ఈడుగు లక్ష్మి, యదులపురం స్వప్న, విద్యార్థులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ తో కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలి

### రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
### ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో ఆరోగ్య వారోత్సవాలు ముగింపు
### మెడికల్ కాలేజీలో ఫ్లాష్ మాబ్
### ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శన
### వైద్య కళాశాల పనుల పరిశీలన



వాస్తవం : రాజన్న సిరిసిల్ల ప్రతినిధి

డ్రగ్స్ తో కలిగే నష్టాలపై యువత, విద్యార్థులకు వైద్యులు, వైద్య విద్యార్థులు అవగాహన కల్పించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య వారోత్సవాల ముగింపు సందర్భంగా సిరిసిల్ల పరిధిలోని వైద్య కళాశాలలో డ్రగ్స్ నియంత్రణ, డ్రగ్స్ తో కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. డ్రగ్స్ తో కలిగే నష్టాలపై వైద్య విద్యార్థులు ఫ్లాష్ మాబ్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.....సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజా పాలన –ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు ఇందులో భాగంగా జూన్ 12వ తేదీ వరకు వివిధ శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాల సందర్భంగా రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు, ఆరోగ్య అవగాహన సదస్సులు చేపట్టామని వెల్లడించారు. ఆరు రకాల ప్రత్యేక వైద్య నిపుణులతో రోగ నిర్ధారణ పరీక్షలు, సేవలు అందించామని తెలిపారు. టీబీ ముక్త్ భారత్ లో భాగంగా జిల్లాకు వచ్చిన మొబైల్ ఎక్స్ రే యంత్రం ప్రారంభించామని, నిర్దేశిత గ్రామాల్లో పరీక్షలు చేస్తున్నారని పేర్కొన్నారు. హెచ్ పీ వీ వ్యాక్సిన్ వేస్తున్నారని వివరించారు. యోగా తో ఉపయోగాలు తెలియజేసేందుకు సిరిసిల్లలో భారీ అవగాహన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. వైద్యుల సలహా సూచనలకు అందరు ఎంతో విలువ ఇస్తారని, ప్రతి డాక్టర్ తమ వద్దకు వచ్చే వారికి ఆరోగ్య సలహాలు ఇవ్వాలని, వైద్య విద్యార్థులు యువత, విద్యార్థులకు డ్రగ్స్ తో కలిగే నష్టాలు, భవిష్యత్తులో వచ్చే ఇబ్బందులపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రస్తుత మంచి అలవాట్లు, ఆహారంపై శ్రద్ధ భవిష్యత్ కు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ను సన్మానించారు. వైద్య కళాశాల పనులు గడువులోగా పూర్తి చేయాలి. వైద్య కళాశాల భవన నిర్మాణ పనులు ప్రభుత్వ నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆర్ అండ్ బీ అధికారులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వైద్య కళాశాల భవనం, బాలుర, బాలిక హాస్టళ్లు, మెస్ ఇతర పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. అన్ని పనులు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి.. వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి సీఈ రాజేశ్వరరెడ్డి, ఈఈ నరసింహాచారి, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నాగార్జున చక్రవర్తి, జీజీ హెచ్ సూపరింటెండెంట్ ప్రవీణ్ కుమార్, ఆర్ఎంఓ సంతోష్ కుమార్, సిరిసిల్ల తహసీల్దార్ మహేష్ కుమార్, తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్‌కు సన్మానం

### శాలువాతో సన్మానించిన వేములవాడ మాజీ అధ్యక్షులు గుడిసె సదానందం




వాస్తవం : వేములవాడ

ఇటీవల జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో కరీంనగర్ న్యాయవాదుల సంఘం అధ్యక్షునిగా గెలుపొందిన గడ్డం లక్ష్మణ్ ను శనివారం వేములవాడ న్యాయవాదుల సంఘం మాజీ అధ్యక్షులు గుడిసె సదానందం ఆధ్వర్యంలో న్యాయవాదులు కరీంనగర్ బార్ అసోసియేషన్ హాల్లో శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు పొత్తూరు అనిల్ కుమార్, పర్లపెల్లి అంజయ్య, పెంట రాజు, మాదాసు దేవయ్య, గుడిసె సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

# దోపిడి పీడనలకు వ్యతిరేకంగా పోరాడిన ప్రతిఘటన యోధుడు పూలే

### సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు
### పూలే 200 జయంతి సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నివాళ్ళు



వాస్తవం : సంగారెడ్డి

దోపిడీ,పీడనలకు వ్యతిరేకంగా ప్రతిఘటన పోరాటాలు చేసిన గొప్ప పోరాట యోధుడు మహాత్మ జ్యోతిబాపూలే అని సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే 200వ జయంతి సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఆవరణలోని ఆయన విగ్రహానికి సిపిఎం జిల్లా కమిటి బృందంతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ భూస్వామ్య సమాజం, పెత్తందారి వ్యవస్థ ప్రబలంగా ఉన్న నాటి కాలంలోనే దోపిడీ పీడనలకు వ్యతిరేకంగా కార్మికులు, రైతులు, కూలీలను కలుపుకొని ప్రతిఘటన పోరాటాలు చేసిన పోరాట స్ఫూర్తి పూలే అని కొనియాడారు. పూలే స్ఫూర్తితో దోపిడీ పీడనలకు వ్యతిరేకంగా పోరాడటం తో పాటు ప్రజాస్వామిక హక్కులను కాలరాసే విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మల్లేశం, సాయిలు, నర్సింలు, నాయకులు కృష్ణ, అశోక్, శివ, సుభాష్, దత్తు తది తరులు పాల్గొన్నారు.

వాస్తవం



# హక్కుల సాధనకు గొల్ల

## కుర్మలు ఏకం కావాలి
## చెల్లి చంద్రశేఖర్ యాదవ్
## కుర్మా దొల్ దెబ్బ ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహణ



వాస్తవం : జైపూర్

జైపూర్: సమాజ హక్కుల సాధన కోసం గొల్ల--కుర్మలు ఐక్యంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెల్లి చంద్రశేఖర్ యాదవ్ అన్నారు. శనివారం జైపూర్ మండల కేంద్రంలో తెలంగాణ గొల్ల--కుర్మా దొల్ దెబ్బ ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు, వివిధ గ్రామాల నుండి గొల్ల, కుర్మా సంఘాల నాయకులు, యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ బినవేణి రాము ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సమాజ ఐక్యత, అభివృద్ధిలో యువత పాత్ర అత్యంత కీలకమని, విద్యా సాధనతో పాటు సామాజిక చైతన్యం పెంపొందించుకోవాలని సూచించారు. సమాజ హక్కుల సాధనకు ఐక్యతే ప్రధాన ఆయుధమని పేర్కొన్నారు.సభలో పలువురు వక్తలు మాట్లాడుతూ గొల్ల--కుర్మా సమాజం ఇప్పటికీ ఆర్థిక, సామాజిక రంగాల్లో వెనుకబడే పరిస్థితి కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ప్రభుత్వం వచ్చినా తమపై వివక్ష కొనసాగుతోందని ఆరోపించారు. కాబట్టి కుల సంస్కరణ కోసం ఇది సరైన సమయమని, అందరూ ఐక్యంగా పోరాటానికి సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు.బహుజన సేన రాష్ట్ర అధ్యక్షులు అంబర్‌పేట శ్రీనివాస్ యాదవ్, సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిద్ది రమేష్ యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీనివాస్ యాదవ్ తదితరులు ప్రసంగిస్తూ, సమాజ అభివృద్ధికి విద్య, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన పెంచుకుని వాటిని సమర్థంగా వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి యాదవులు, సంఘ నాయకులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని సమాజ ఐక్యతకు మద్దతు తెలిపారు. సమ్మేళనం ద్వారా గొల్ల--కుర్మా సమాజంలో ఐక్యత భావం మరింత బలపడిందని నిర్వాహకులు తెలిపారు.

# అణగారిన వర్గాల విముక్తికి జ్యోతిరావు పూలే చేసిన కృషి వెలకట్టలేనిది



## తోకల శ్రీనివాస్ రెడ్డి

వాస్తవం : రాజేంద్రనగర్

స్త్రీ విద్యకు అణగారిన వర్గాల విముక్తికి మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన కృషి భారత సామాజిక చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మైలార్దేవ్పల్లి బాబుల్ రెడ్డి నగర్ లో ఎస్సీ, ఎస్టీ, బీసీ చైతన్య వేదిక ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీనివాస్ రెడ్డి జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మన మందరం పూలే ఆశయాలకు సిద్ధాంతాలకు అనుగుణంగా నడుచుకున్నప్పుడే ఆయనకు అసలైన నివాళి అర్పించిన వారమవుతామని అన్నారు. సత్యశోధక్ సమాజ్ స్థాపించి బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం, వారిపై జరుగుతున్న అణిచివేతకు వ్యతిరేకంగా పోరాడిన దీశాలి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ సర్కిల్ జయంతి ఉత్సవాల కమిటీ సభ్యులు, రాష్ట్ర అధ్యక్షుడు కే. హరినాథ్, మహిళా అధ్యక్షురాలు కే. సుజాత, జనరల్ సెక్రెటరీ డి. మాలతి, మాధవి, లావణ్య, శిరీష, అరుణ, అనిల్, జైరాం జై భీమ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గోల్కొండ రాజు, జనరల్ సెక్రెటరీ ఎడ్ల కాడి సూర్యం, తలారి చిన్న, రమేష్, అమర్ రెడ్డి, శంకర్ రెడ్డి, దళిత బహుజన నాయకులు, స్థానిక కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

# ఇల్లందలో హిందూ ధర్మ మహా సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ

## ఏప్రిల్ 18న ప్రభుత్వ పాఠశాల మైదానంలో భారీ బహిరంగ సభ పాల్గొననున్న పూజ్యశ్రీ పరబ్రహ్మానంద గిరి స్వామీజీ, శ్రీ భాగయ్య



వాస్తవం : వర్ధన్నపేట

వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో ఈ నెల 18వ తేదీన నిర్వహించనున్న హిందూ ధర్మ మహా సమ్మేళనం విజయవంతం చేయాలని కోరుతూ శనివారం నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు. గ్రామ సర్పంచ్ కమిటీ అధ్యక్షులు బేతి సాంబయ్య ముఖ్య అతిథిగా హాజరై పోస్టర్‌ను విడుదల చేశారు.ఆధ్యాత్మిక చైతన్యం – ప్రముఖ వక్తల రాక...ఈ మహా సమ్మేళనానికి హిందూ ధర్మ ప్రచారకులు, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్తలు విచ్చేస్తున్నారు కరీంనగర్ పరంధామ ఆశ్రమ పీఠాధిపతి పూజ్య శ్రీ శ్రీ శ్రీ పరబ్రహ్మానంద గిరి స్వామీజీ వారు భక్తులకు దిశానిర్దేశం చేయనున్నారు. ఆర్.ఎస్.ఎస్. అఖిల భారతీయ కార్యకారిణి సభ్యులు శ్రీ భాగయ్య హిందూ ధర్మ ఆవశ్యకతపై ప్రసంగిస్తారు. వరంగల్ విభాగ్ కార్యవాహిక సేవిక సమితి ప్రతినిధి శ్రీమతి పోకల జ్యోతి పాల్గొంటారు.ఐక్యత చాటేలా సమ్మేళనం...గ్రామ సర్పంచ్ బేతి సాంబయ్య మాట్లాడుతూ హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేసి, మన సంస్కృతిని కాపాడుకోవాలనే లక్ష్యంతో ఈ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని వర్గాల ప్రజలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు వన్నాల వెంకటరమణ, బిఆర్ఎస్ నాయకులు ఈగ మల్లేశంలను కమిటీ సభ్యులు కలిసి ఆహ్వాన పత్రికలను అందజేశారు.కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ...18వ తారీఖు ?సాయంత్రం 5:30 గంటలకు సభ ప్రారంభమవుతుందని సభ ప్రారంభానికి ముందు ?సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం, సాంస్కృతిక కార్యక్రమాలు కలవని ?సభకు వచ్చే భక్తులకు అన్న ప్రసాద వితరణ ఏర్పాటు ఉందని,?హాజరైన ప్రతి ఒక్కరికీ పంచముఖి రుద్రాక్ష మాల, మహిళలకు పుణ్య క్షేత్రం నుండి తెచ్చిన గాజులు అందించడం జరుగుతుందని ఇల్లంద ఉప మండలం పరిధిలోని కట్ర్యాల, కడారి గూడెం, రామోజీ కుమ్మరిగూడెం, ఉప్పరపల్లి, నల్లబెల్లి, రాంధన్ తండ, చంద్రు తండ గ్రామాల హిందూబంధువులంతా పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ?ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన సమితి కమిటీ సభ్యులు పెద్దగోని కవిరాజు, పెంచాల కుమారస్వామి, తుల్లా కుమారస్వామి, నాంపెల్లి యాకయ్య, మచ్చ సమ్మయ్య, రాయపురం కుమారస్వామి, బొచ్చు యాదగిరి, అనుమాన ప్రేమ్ ప్రసాద్, సట్ల అనిల్, సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా విద్యా వ్యాప్తికి పూలే చేసిన పోరాటం మనందరికీ ఆదర్శం



## కన్య గారి నరసింహారెడ్డి

వాస్తవం : రాజేంద్రనగర్

వితంతు పునర్వివాహాలను ప్రోత్సహిస్తూ మహిళా విద్య వ్యాప్తి కోసం మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన పోరాటం మనందరికీ ఆదర్శమని సిపిఐ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి కన్య గారి నర్సింహారెడ్డి అన్నారు. శనివారం మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా రాజేంద్రనగర్ జూనియర్ కాలేజ్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి నరసింహారెడ్డి, సిపిఐ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పూలే కుల వ్యవస్థ, అంటరానితనాన్ని తీవ్రంగా వ్యతిరేకించి బడుగు బలహీన వర్గాల విద్యాభివృద్ధికి కృషి చేశారన్నారు. బాల్యవివాహాలు, సామాజిక అన్యాయాలను ఎదిరించేందుకు ప్రజలను ఉత్తేజపరుస్తూ ఎన్నో పోరాటాలను కొనసాగించారని గుర్తు చేశారు. భార్య సావిత్రిబాయి పూలే తో కలిసి అప్పట్లో కఠిన పరిస్థితులను ఎదుర్కొని మరి స్త్రీ విద్య కోసం పోరాడారని ఆయన పోరాట పటిమను కొనియాడారు. పూలే ఆశయ సాధనకు మనందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు జే. ఆనంద్ గౌడ్, మండల సహాయ కార్యదర్శి జె. విజయానంద గౌడ్, జె. సదానంద గౌడ్, మధు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్య పరిష్కరించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు



వాస్తవం : రామగిరి

శనివారం రామగిరి మండలం రత్నాపూర్ గ్రామం సంజీవ్ నగర్ కాలనీ లో నూతన ట్రాన్స్ఫార్మర్ పెట్టడం జరిగింది.ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు రామగిరి మండలం రత్నాపూర్ గ్రామం సంజీవ్ నగర్ కాలనీ లో ప్రజలు లో వోల్టేజ్ కారణంతో ఇబ్బందులు పడుతున్నారని నూతన ట్రాన్స్ఫార్మర్ పెట్టడం జరిగింది.ఈ సందర్భంగా నూతన ట్రాన్స్ఫార్మర్ ను శాంక్షన్ చేసిన మంత్రి శ్రీధర్ బాబు కు ఆ వార్డ్ మెంబర్ సభ్యులు,ప్రజలు హర్షం వ్యక్తం చేశారు,ఈ యొక్క సమస్య పరిష్కారానికి సహకరించిన మంథని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోట్ల తిరుపతి యాదవ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రోడ్డ బాపు,రామగిరి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కండె పోషం,గ్రామ వార్డ్ మెంబర్ సభ్యులు కండె లక్ష్మీ,కండె సాహితీ,కాంగ్రెస్ నాయకులు కండె గట్టయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు వార్డ్ ప్రజలు,పాల్గొన్నారు.

# నాసిరకంగా రోడ్డు నిర్మాణ పనులు

వాస్తవం : చిగురుమామిడి

ఉల్లంపల్లి నుండి సుందరగిరి వరకు తారు రోడ్డు మంజూరు చేయాలని ఎన్నో ఏళ్లుగా ఆయా గ్రామాల ప్రజలు అధికారుల కు ప్రభుత్వాలకు తెలియపరచి ఎన్నో దఖాస్తులు ఇచ్చారు.ఫలితంగా బిటి రోడ్డు నిర్మాణానికి గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది.ఉల్లంపల్లి గ్రామ ప్రజలు వివిధ ప్రాంతాలు పట్టణాలకు కూలి పనులు,వివిధ అవసరాలకు సుందరగిరి స్టేజి ప్రధాన కేంద్రంగా నిత్యం వెళుతుంటారు వస్తుంటారు.మట్టి రోడ్డుపై ఉల్లంపల్లి వెళ్లాలంటే అనేక కష్టాలు ఎదుర్కొన్నారు.కొన్ని సార్లు రాత్రులు ప్రయాణం చేస్తున్నప్పుడు ఎలుగుబంట్లు దాడులు చేసిన ఘటనలు కూడా ఎదురయ్యాయి.గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆయంలో 22-2023వ సంవత్సరంలో ఉల్లంపల్లి నుండి సుందరగిరి వరకు బిటి రోడ్డును నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం-పంచాయతీ రాజ్ శాఖ సిఆర్ఆర్ నిధులు 225.00 లక్షల రూపాయలు మంజూరు కాగా అప్పటి హుస్నాబాద్ ఎంఎల్ఎ వొడితల సతీష్ కుమార్ పనులకు 2023 ఆగస్టు 26వ తారీఖున శంకుస్థాపన చేశారు.2023 అసెంబ్లీ ఎన్నికలు,స్థానిక ఎన్నికల నేపథ్యంలో రోడ్డు నిర్మాణ పనులకు కాస్త ఆలస్యం అయినప్పటికీ సంబంధింత కాంట్రాక్టర్ పనులను ప్రారంభించారు.కాగా రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యతతో లోపాలు మాత్రం కనబడుతున్నాయని ఉల్లంపల్లి గ్రామ ప్రజల నోట ఆరోపణలు వినబడుతున్నాయి.బిటి రోడ్డు నిర్మాణ పనులను పూర్తిగా నిర్లక్ష్యంతో చేస్తున్నారని స్పష్టంగా కనిపిస్తోంది.బిటి రోడ్డు నిర్మాణానికి వాడే కంకరను సరైన మోతాదులో ఉపయోగించకుండా కంకర వేశామా లేదా? అన్నట్లు పనులను చేస్తున్నారని.అక్కడక్కడకంకరకు బదులు ఎక్కువ ఎర్ర మట్టి మొరం పోసి పనులను చేస్తున్నారని ప్రజల నోట గుసగుసలు వినిపిస్తున్నాయి.ఇలా అయితే భవిష్యత్ లో రోడ్డు వేసిన తక్కువ కాలంలోనే కుంగిపోవడం గుంతలు పడడం కాయంగానే కనిపిస్తుంది.సరైన పద్ధతిలో రోడ్డు తొక్కించకుండా తారు వేస్తున్నారు.ఈ క్రమం లోనే శనివారం తారు వేసే క్రమంలో తారు వేడిచేసే యంత్ర వాహనం ఉల్లంపల్లి పాఠశాల చౌరస్తాకు సమీపాన కంకరతో తొక్కించిన రోడ్డు కుంగిపోవడంతో గ్రామస్తులు ప్రయాణికులు వాహనదారులు రోడ్డు ఇప్పుడే కుంగిపోతుందని సందేహం వ్యక్తం చేస్తున్నారు.





# ఘనంగా మాత్మ జ్యోతిరావు పూలే జయంతి



వాస్తవం : సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సామాజిక అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసి, మహిళల, అణగారిన వర్గాల విద్యాభివృద్ధి కోసం కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే గారి జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వారికి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఘన నివాళులు అర్పించిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే



వాస్తవం : జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ ఫిలింనగర్ లో నిర్వహించిన మహాత్మ జ్యోతి రావు పూలే 199వ జయంతిని పురస్కరించుకొని ఆ మహనీయుని విగ్రహం వద్ద ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ తండ్రి, బీ.సీ జేఏసీ చైర్మన్ వి.చిన్న శ్రీశైలం యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని విగ్రహానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు వారు దాదాపు 500 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వి. నవీన్ యాదవ్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతి రావు పూలే సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, విద్యా విస్తరణ కోసం, మహిళల హక్కుల కోసం నిరంతరం పోరాడిన గొప్ప సామాజిక సంస్కర్త అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాత్మ పూలే విగ్రహాని కి ఘనంగా నివాళులు అర్పించారు.

# డీ అడిక్షన్, కౌన్సెలింగ్ కేంద్రం ప్రారంభం

### జీజీహెచ్‌లో ప్రారంభించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే

వాస్తవం : సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ వారోత్సవాల్లో ఏర్పాటు చేసిన డీ అడిక్షన్ కౌన్సెలింగ్ కేంద్రాన్ని రాజన్న సిరిసిల్లజిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లా ఎస్పీ మహేష్ బి గితే తో కలిసి శనివారం ప్రారంభించారు. అలాగే డెడికేటెడ్ సెమీ ఐసీయూ వార్డును ప్రారంభించి.. అక్కడ అందించే సేవలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.....ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా డ్రగ్స్ తో కలిగే నష్టాలపై అవగాహన రోజు సందర్భంగా జిల్లా కేంద్రంలోని జీజీహెచ్ లో ప్రారంభించామని తెలిపారు. డ్రగ్స్ నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు. డ్రగ్స్ తో కలిగే నష్టాలపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. కోర్టు నిర్మాణ పనుల పరిశీలన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నూతన కోర్టు భవన పనులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శనివారం పరిశీలించారు. పనుల పురోగతి పై ఆరా తీసి.. ఆర్ అండ్ బి అధికారులకు పలు సూచనలు చేశారు. పనుల్లో వేగం పెంచాలని సూచించారు.ఈకార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత, ఆర్ ఎంఒ డాక్టర్ సంతోష్ కుమార్, తహసీల్దార్ మహేష్ కుమార్, ఆర్ అండ్ బి అధికారులు, వైద్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# అణగారిన వర్గాల ఆశాజ్యోతి, దార్శనికుడు జ్యోతిబా పూలే

### జయంతి సందర్భంగా ఘన నివాళులు

వాస్తవం : హుస్నాబాద్

అణగారిన వర్గాలకు ఆశాజ్యోతి, విద్యావేత్త, కుల వ్యవస్థను, అంటరానితనాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన దార్శనికుడు మహాత్మా జ్యోతిబా పూలే అని పలువురు కొనియాడారు. శనివారం మహాత్మా జ్యోతిబా పూలే 199 వ జయంతి సందర్భంగా వివిధ పార్టీలు, సంఘాలకు చెందిన నాయకులు హుస్నాబాద్ పట్టణంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. పురపాలక సంఘ కార్యాలయంలో చైర్ పర్సన్ దండి లక్ష్మి ఆధ్వర్యంలో, అంబేద్కర్ చౌరస్తాలో పలు పార్టీలకు చెందిన నాయకులు ఈ వేదుకల్లో పాల్గొన్నారు. జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఈ సందర్భంగా నివాళులు అర్పించారు. భారతదేశంలో సామాజిక సంస్కరణలకు పునాది వేసిన మహానుభావుడు, వెనుకబడిన వర్గాల విద్యాభివృద్ధికి విశేష కృషి చేసిన విద్యావేత్త, సమానత్వం, విద్యా హక్కు మరియు సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహోన్నత వ్యక్తి జ్యోతిబా పూలే అని వారి సేవలను స్మరించుకున్నారు. మహాత్మ జ్యోతి బాపూలే దంపతులు ఎన్నో అవమానాలు ఎదుర్కొని బడుగు బలహీన వర్గాల ప్రజలకు విద్య వల్ల కలిగే ప్రయోజనాల గురించి బోధించారని చెప్పారు. రాజులను, బ్రిటిష్, బ్రాహ్మణ వ్యవస్థను వ్యతిరేకించి మూఢనమ్మకాల వల్ల ప్రజలను చైతన్య పరచాలని మాట్లాడారు. జ్యోతిబాపూలే తన భార్య సావిత్రిబాయి పూలే తో కలిసి మహిళల కోసం పాఠశాలలు ప్రారంభించిన మార్గదర్శకుడు అన్నారు. పూల వ్యాపారం చేసే కులంలో పుట్టినప్పటికీ అనగారిన వర్గాలు మహిళల అభ్యున్నతి కోసం స్త్రీ విద్య ,సమానత్వ హక్కుల కోసం సమాజంలో ఉన్న అసమాన తల పైన జీవితాంతం పోరాడారని గుర్తు చేసుకున్నారు. ముఖ్యంగా విద్యావంతులైతేనే తప్ప సామాజిక మార్పు సాధ్యం కాదని నమ్మిన వ్యక్తి అన్నారు. పురపాలక సంఘ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ దండు లక్ష్మి, వైస్ చైర్ పర్సన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు పాల్గొనగా, అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ జన జాగృతి అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు. 200 జయంతికి వచ్చే సంవత్సరం మహాత్మ జ్యోతిబాపూలే దంపతుల విగ్రహాలు హుస్నాబాద్లో ఏర్పాటు చేయాలి. ఈ విగ్రహ ఏర్పాటుకు సంబంధించి పూలే విగ్రహ కమిటీ చైర్మన్ బొలిశెట్టి శివయ్య ప్రత్యేక చొరవ తీసుకొని మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లాలన్నారు.



# మహనీయులను అర్థం చేసుకుంటేనే చరిత్ర సృష్టిస్తాం

**అవమానం..బానిసత్వం రూపుమాపేందుకే నా పోరాటం**
**పోరాటం చేసే ప్రతి వ్యక్తిని ప్రోత్సహించేది అగ్రవర్ణాలే**
**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్**



వాస్తవం : రామగిరి

అట్టడుగు వర్గాల కోసం ఆనాడే ఆలోచన చేసిన మహనీయులను అర్థం చేసుకోకపోతే చరిత్ర సృష్టించలేమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు.మహనీయుల మాసోత్సవాల్లో బాగంగా రామగిరి మండలం సెంటనరీ కాలనీలో మహాత్మ జ్యోతిరావుపూలే విగ్రహానికి దీక్షాపరులతో కలిసి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులను చూడకపోయినా చిన్నప్పటి నుంచే న్యాయబద్ధంగా సమాజం కోసం భవిష్యత్ కోసం అనేక నిర్ణయాలు తీసుకున్నట్లు చెప్పారు.1998లో తనకు అవమానం అంటే అర్థం అయిందని,దౌర్జన్యం,గుండాయిజం అంటే మంథనిలోని క్రీడామైదానంలో చూశానని తెలిపారు.ఎక్కడి నుంచే క్రికెట్ చూసేందుకు వచ్చి గ్రౌండ్‌లో నడుచుకుంటూ వెళ్తున్న ఓ వ్యక్తిని  మంథనికి చెందిన మరో వ్యక్తి మధ్యలో ఆపి కొడుతుంటే చూసి ఇంత అన్యాయమా అని బాధలో ఆలోచన చేసి అవమానం బానిసత్వాన్ని రూపుమాపేందుకు నియోజకవర్గంలో యుద్ధం మొదలుపెట్టానని అన్నారు.మహాత్మ జ్యోతిబా పూలే,డా.బీఆర్ అంబేద్కర్‌ల గురించి 2011లో శంకర్‌లాల్ ద్వారా తెలుసుకుని అర్థం చేసుకుని ఆనాటి నుంచి ఇప్పటి వరకు వారి ఆశయాల కోసం పనిచేస్తున్ననని అన్నారు.తాను ఎమ్మెల్యేగా ఓడిపోయిన తర్వాతనే మహనీయులను వాడుకుంటున్నరని మాట్లాడుకుంటున్నారని, కానీ 2014లో ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత 2015లోనే జ్యోతిబా పూలే క్యాంస విగ్రహం ఆవిష్కరణ చేశామని,రాష్ట్రంలో కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడం ఇక్కడే మొదటిదని ఆయన అన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన మరుసటి సంవత్సరం నుంచే మహనీయుల మాసమని ప్రచార కర్యక్రమం నిర్వహించినట్లు ఆయన గుర్తు చేశారు. చాలా మంది ఇప్పటి వరకు అనుకుంటూనే ఉన్నరని మహనీయుల గురించి ఎంత చెప్పినా పుట్ట మధు ఓడిపోయాడని చులకనగా చూస్తూ అపహాస్యం చేస్తున్నరని,కానీ మహాబారతంతో అర్జునిడి లక్ష్యం ఏవిధంగా ఉంటుందో అదే విధంగా తనకు అంతిమ విజయం కన్పిస్తుందన్నారు.ఓటమిలో కూడా గెలుపును చూశానన్నారు. మహనయుల చరిత్ర చెప్తున్నం కనుకనే నిన్నటి వరకు ఉచితంగా ఓట్లు దండుకుని గెలిచిన మంథని ఎమ్మెల్యే ఈనాడు వేయి రూపాయలుపెట్టి ఓట్లు కొంటున్నాడని అయన అన్నారు.ఆనాడు కాన్సీరాం పదేపదే ప్రభుత్వాలను కూలదోస్తున్నరని అడిగితే ఎన్నిసార్లు ఎన్నికలకు వస్తే అన్నిసార్లు నా సమాజానికి పైసలు వస్తయని సంతోషపడ్డడని, అలాగే ప్రస్తుతం తాను సంతోషపడుతున్నానని అన్నారు.పదేండ్లు మనం అధికారంలో ఉన్నం ఓసీలకు,మన కులాలకు వ్యతిరేకమని కొందరు పిచ్చికుతలు కూస్తున్నరు కానీ పదేండ్లలో ఏ ఒక్క అగ్రవర్ణాన్ని ఇబ్బంది పెట్టని చరిత్ర చూపామన్నారు.మహాత్మపూలే,అంబేద్కర్‌లాంటి మహనీయుల పోరాటానికి అగ్రవర్ణాలే బ్యాక్ గ్రౌండ్‌గా నిలిచారని,పోరాటం చేసే ప్రతి వ్యక్తికి బ్యాక్ గ్రౌండ్ ఉండి ముందుకు నడిపిచ్చిన వాళ్లు అగ్రవర్ణాలే అని అన్నారు. వందల సంవత్సరాల ముందు నుంచి చైతన్యవంతులు,ఆలోచన పరులు,సమాజాన్ని మేలుకొలుపాలనే వారు ఉంటరని,ఆనాడు పూలేకు అంబేద్కర్‌కు సహకారం చేసింది బ్రాహ్మణులేనని, తనకు ఈనాడు సహకారం అందించేది బ్రాహ్మణులే అని అన్నారు.బీసీలు మహనీయుల చరిత్ర ఎప్పటి వరకు వినరో అప్పటి వరకు చరిత్ర సృష్టించరన్నారు.అలాగే ఎస్సీలను ప్రేమించకుండా కలుపుకుని పోనంత వరకు మనం కిందకే పోతామన్నారు.ప్రతి బీసీ పూలే చరిత్ర వినాలని ఆయన పిలుపునిచ్చారు.ఆనాడు పూలేను గురువుగా స్వీకరించి అర్థం చేసుకున్నడు కనుకనే అంబేద్కర్ అంత గొప్పవాడయ్యారన్నారు. ఈనాడు బీసీల్లోని కులాలను వేరు చేసుకుంటూ పటేల్,గౌడ్, ముదిరాజ్,యాదవ్ అంటూ జెట్కాలు పెట్టుకుంటున్నామని, ముందు ఆ జెట్కాలను పెట్టుకోవడం మానుకోవాలన్నారు.కేవలం బీసీలు అంటే అన్ని కులాలను కలుపుకుపోవాలే కానీ అందులో విభజన చేసుకోవద్దన్నారు.కులాల పేరుతో మనల్ని విభజించారని,మనలో వైషమ్యాలు పెంచారని ఆయన గుర్తు చేశారు. మాలమాదిగలు,బీసీలను కలువకుండా చేసిన చరిత్రను అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.తాను ఈనాడు ఏ కుల సంఘ మీటింగ్‌కు వెళ్లడం లేదని,కేవలం బీసీల మీటింగ్ అంటేనే వెళ్లాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఆనాడు బీసీలకు రిజర్వేషన్‌లు ఉండాలని కోరుకున్న అంబేద్కర్‌ను కాంగ్రెస్ పార్టీ మనకు దూరం చేసిందని,ఒక్కవర్గానికి చెందినవారని ప్రచారం చేసిందన్నారు.అంబేద్కర్ రిజర్వేషన్‌ల పుణ్యాన ఈనాడు ఎస్సీలు అసెంబ్లీ, పార్లమెంట్‌లో కూర్చుంటరనే విషయాన్ని బీసీలు గుర్తించాలన్నారు.ఆనాడు అంబేద్కర్‌ను అర్థం చేసుకుని ఆయన వెంట ప్రయాణం చేసి ఉంటే ఇప్పటికే గొప్పగా ఎదిగివాళ్లమని అన్నారు. నియోజకవర్గంలో 40ఏండ్లు ఒక కుటుంబం ఇంత పెద్ద సంఖ్యలో ఉన్న మనల్ని విడగొట్టి వాళ్ల రాజ్యం ఏలుతాండ్లని,రెండున్నర ఏండ్లలో అన్న తర్వాత తమ్ముడికి పదవి వచ్చిందే తప్ప మరొకరికి పదవులు ఇచ్చారా అని ప్రశ్నించారు. మహనీయుల చరిత్ర చెప్పడం మూలంగానే కాంగ్రెస్‌పార్టీలో ఐదు,పదిశాతం మందికి పదవులు ఇచ్చి గౌరవిస్తున్నారనే విషయాన్ని చాటి చెప్పాలన్నారు.బీసీలు మహనీయుల చరిత్రను అర్థం చేసుకోవాలని,ఆ దిశగానే తన పోరాటం కొనసాగుతుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

# సిద్దిపేటలోమహాత్మ జ్యోతిబాపూలే 200 జయంతి ఉత్సవాలు

**ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ అహ్మద్**



వాస్తవం : సిద్దిపేట ప్రతినిధి

జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శనివారం సిద్దిపేట పట్టణంలోని విపంచి కళానిలయంలో నిర్వహించిన మహాత్మ జ్యోతిబా పూలే 200వ జయంతి ఉత్సవాలకు జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్ ) అబ్దుల్ అహ్మద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...ముందుగా మహాత్మ జ్యోతిబాపూలే 200 వ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన 200 సంవత్సరాల క్రితం జన్మించిన ఆయన జీవిత ప్రయాణం, సాధించిన విజయాలు, ఒడిదుడుకులు గూర్చి నేటి యువత తెలుసుకోవాలని సూచించారు. ఆయన యొక్క చరిత్రను చదివి నేటితరం ప్రజలకు దాని యొక్క ప్రాముఖ్యతను  తెలపాలి. నేడు మనం కులం, మతం, జాతి, లింగ బేధాలు లేకుండా ఇలా జీవిస్తున్నాము అంటే రెండు వందల సంవత్సరాల క్రితం మహాత్మ జ్యోతిబాపూలే లాంటి వారు చేసిన త్యాగాల ఫలితంగానే అని తెలుసుకోవాలి. జీవితంలో ఎదగాలంటే అది చదువుతూనే సాధ్యమవుతుందని ఒక దృఢ సంకల్పం వారికి ఉండేది. ఎన్నో కష్టాలు, అవమానాలు పడుతూ చదువు కొనసాగించారు. తన భార్య సావిత్రిబాయి పూలేకు సైతం చదువు చెప్పించి బాలికల విద్యకు నాంది పలికారు. కుటుంబ సభ్యులు, సమాజం ప్రతి ఒక్కరూ తాను చేస్తున్న పనులకు అడ్డం పడిన తను దృఢ సంకల్పంతో అనుకున్న పనిని ఎన్ని ఒడ్డులు కొడుకులు ఎదురైన ఎదుర్కొని పూర్తి చేసి సాధించే తత్వం నేటితరం యువత జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే దంపతులను చూసి నేర్చుకోవాలని సూచించారు.  కార్యక్రమంలో సిద్దిపేట మున్సిపల్ ఛైర్పర్సన్  కడవేరుగు మంజుల రాజనర్సు, డీఆర్వో నాగరాజమ్మ, బీసీ వెల్ఫేర్ అధికారి సయ్యద్ రఫీ, నాయకులు పయ్యావుల రాములు, పోచబోయిన శ్రీహరి యాదవ్, మామిండ్ల ఐలయ్య, మురళీకృష్ణ, నవీన్ గౌడ్, ప్రశాంత్, పర్శరాములు, కోటగిరి ప్రభాకర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.










# మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి



జనగామ కరుణాకర్ రావు

వాస్తవం : కాటారం

కాటారం మండల కేంద్రంలో మహనీయుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ జనగామ కరుణాకర్ రావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో కుల వివక్ష, అంటరానితనం నిర్మూలనతో పాటు మహిళా విద్యాభివృద్ధికి మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన సేవలు అపారమని పేర్కొన్నారు. తన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి 1848లో పూణేలో బాలికల కోసం తొలి పాఠశాలను స్థాపించడం ద్వారా సమాజంలో మార్పుకు శ్రీకారం చుట్టారని తెలిపారు.సమానత్వం, హేతువాదం కోసం 'సత్యశోధక్ సమాజ్'ను స్థాపించి అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన పూలేకు 'మహాత్మా' బిరుదు లభించిందని గుర్తు చేశారు. ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీలకు, కులమతాలకు అతీతంగా నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌బిఐ ఏటీఎంను ఎత్తుకెళ్లిన దొంగలు



ఎల్లారెడ్డిపేటలో కలకలం

వాస్తవం : ఎల్లారెడ్డిపేట

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో సంచలన ఘటన చోటుచేసుకుంది. ఎస్‌బిఐ ఏటీఎం మిషన్‌ను గుర్తు తెలియని దొంగలు ఎత్తుకెళ్లడం స్థానికంగా కలకలం రేపింది.శుక్రవారం అర్ధరాత్రి సుమారు 2 గంటల సమయంలో ఈ ఘటన జరిగినట్లు సమాచారం. ఏటీఎంలో దాదాపు రూ.6 లక్షల నగదు ఉన్నట్లు తెలిసింది.దొంగతనం జరిగిన విషయం తెలిసిన వెంటనే పోలీసులు అప్రమత్తమయ్యారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగి డాగ్ స్క్వాడ్, ఫింగర్‌ప్రింట్ నిపుణులతో సంఘటన స్థలాన్ని పరిశీలించారు.తరువాత సమీపంలోని అక్కపెల్లి గ్రామ శివారులో ఏటీఎం మిషన్‌ను పగలగొట్టి, అందులోని పరికరాలను వదిలిపెట్టి వెళ్లారు.దొంగలు పరారైనట్లు గుర్తించారు.సంఘటన స్థలాన్ని ఎస్పీ, డీఎస్పీ, సీఐ, ఎస్‌ఐలు పరిశీలించి, నిందితులను త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు. పోలీస్ స్టేషన్ సమీపంలోనే ఈ దొంగతనం జరగడం గమనార్హంగా మారింది.

# ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం



వాస్తవం : కాటారం

కాటారం మండలంలోప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల పాలన కార్యక్రమంలో భాగంగా కాటారం మండలంలోని ట్రైబల్ వెల్ఫేర్ బాయ్స్ పాఠశాలలో మదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ ఎం. మౌనిక పాల్గొని విద్యార్థులకు డ్రగ్స్ (మత్తు పదార్థాలు) వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలపై వివరించారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల గుండె, ఊపిరితిత్తులు, కాలేయం, మెదడు వంటి అవయవాలకు తీవ్రమైన నష్టం కలుగుతుందని చెప్పారు.అలాగే మెదడు పనితీరు తగ్గిపోవడం, జ్ఞాపకశక్తి మందగించడం, వ్యసనం ఏర్పడడం వంటి సమస్యలు తలెత్తుతాయని హెచ్చరించారు. ప్రవర్తనలో మార్పులు చోటుచేసుకొని కోపం, భయం, నిరాశ పెరుగుతాయని తెలిపారు.డ్రగ్స్ ప్రభావంతో చదువు, ఉద్యోగాలలో వెనుకబడటం, కుటుంబ సంబంధాలు దెబ్బతినడం, ఆర్థిక సమస్యలు ఎదురుకావడం జరుగుతుందని వివరించారు. అధిక మోతాదులో వాడితే ప్రాణాపాయం కూడా సంభవించవచ్చని సూచించారు."మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవితం గడపాలి" అని విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సోమా నాయక్, వైస్ ప్రిన్సిపాల్ మాధవి, ఏఎన్ఎం శ్యామలత, ప్రీతి, ఆశలు స్వరూప, రాణి, లతతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్.జి-3,ఎ.పి.ఎ ఏరియా లో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే వేడుకలు



వాస్తవం : రామగిరి

మహాత్మా జ్యోతిరావు పూలే మహిళా విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేశారని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు.మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతిని పురస్కరించుకొని రామగుండం-3,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల ఆధ్వర్యంలో శనివారం జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది.ముందుగా సెంటినరీ కాలనీ లోని మార్కెట్ కూడలి వద్ద గల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం జీఎం కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.తదుపరి కేక్ కట్ చేసి అందరికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే అణగారిన వర్గాల అభ్యున్నతితో పాటు, అంటరానితనం రూపుమాపడానికి అహర్నిశలు కృషి చేశారని, వారు సమాజాభివృద్ధి కోసం చేసిన సేవలు మరువలేనివని అన్నారు.ఆ రోజుల్లోనే బాలికల కోసం ప్రత్యేక పాఠశాలలు నెలకొల్పి మహిళా విద్యాభివృద్ధికి కృషి చేశారని అన్నారు.వారి ఆశయాలకు అనుగుణంగా పని చేస్తూ,వారి బాటలో నడవాలన్నారు.ఎస్వోటు జీఎం బి.వి.సత్య నారాయణ,గుర్తింపు,ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి,కోట రవీందర్ రెడ్డి,ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్,బిసి ఉద్యోగుల సంఘం నాయకులు కె.ఐలయ్య,బెల్లం శ్రీనివాస్,ఒబిసి ఉద్యోగుల సంఘం నాయకులు నాగెల్లి సాంబయ్య,ఇసంపెల్లి రమేష్,ఏరియా ఇంజినీర్ సుధాకర్ రెడ్డి,ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రవీణ్ వి ఫాటింగ్, విభాగాల అధిపతులు బి.టి. మురళీ కృష్ణ, రాజారెడ్డి,రాజేంద్ర కుమార్,సి.జె.సురేఖ,రవి చరణ్, సునీల్ ప్రసాద్,తోపాటు ఇతర అధికారులు,ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సమానత్వానికి ప్రతీకగా జ్యోతిరావు పూలే



వాస్తవం : జైపూర్

సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని జైపూర్ మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక నాయకులు, ప్రజలు కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.మాజీ ఎంపీటీసీ మంతెన లక్ష్మణ్ మాట్లాడుతూ పూలే  సేవలు సమాజానికి మార్గదర్శకమని అన్నారు. అణగారిన వర్గాలకు విద్యా హక్కులు అందించడంలో ఆయన చేసిన కృషి గొప్పదని కొనియాడారు. ముఖ్యంగా స్త్రీల విద్యపై ఆయన చూపిన దృష్టి, తీసుకున్న చర్యలు నేటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.కులవ్యవస్థకు వ్యతిరేకంగా సత్యశోధక్ సమాజం ద్వారా పోరాడి సమానత్వానికి పునాది వేశారని, వితంతువుల పునర్వివాహాలను ప్రోత్సహిస్తూ వారికి గౌరవప్రదమైన జీవితం అందించేందుకు కృషి చేశారని వివరించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పండుగ రాజన్న, ఉప సర్పంచ్ ఇరిగిరాల శ్రావణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబల్ల రవి, శీలం వెంకటేష్, వేల్పుల శివ, మంతెన అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి

## నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



వాస్తవం : రాజన్న సిరిసిల్ల ప్రతినిధి

మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించగా, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతిరావు పూలే సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్ డిఓ వెంకటేశ్వర్లు, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసాచారి, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, సిరిసిల్ల తహసీల్దార్ మహేష్ కుమార్, పాల్గొన్నారు.